
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



తూర్పుగోదావరి

జిల్లా వార్తలు

మంగళవారం 29 జూలై 2025 | 5

ఐవీఎఫ్ కేంద్రాలపై ఫిర్యాదులుంటే..

డయల్ 81255 67830

ఆంధ్రజ్యోతి వార్తకు డీఎంహెచ్‌వో స్పందన

రాజమహేంద్రవరం అర్బన్, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఐవీఎఫ్, సరోగసీ కేంద్రాల్లో ప్రభుత్వ ప్రమాణాలకు విరుద్ధంగా ఏదైనా జరిగితే తగిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో డాక్టర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఆంధ్రజ్యోతి దినపత్రికలో సోమవారం "అమ్మబడును".. అమ్మతనానికో రేటు శీర్షికన ప్రచురితమైన వార్తకు ఆయన స్పందించారు. ఐవీఎఫ్ కేంద్రాలపై ఎలాంటి ఫిర్యాదులున్నా సెల్ 81255 67830 నెంబరుకు ఫోన్ చేయవచ్చన్నారు. సమాచారం ఇచ్చిన వారి విషయంలో గోప్యత పాటించడం జరుగుతుందన్నారు. ప్రతి కేంద్రాన్ని డిస్ట్రిక్టు అప్రోప్రియేట్ అథారిటీ తరఫున పరిశీలించి ఏఆర్‌టీ, సరోగసీ చట్టం 2021 మార్గదర్శకాల ప్రకారం మానిటరింగ్ చేయడం జరుగుతున్నదన్నారు.

సేవ్ ట్రీ

వృక్షో రక్షతి.. రక్షితః అనేది నానుడి.. వృక్షాలను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని అర్థం.. ప్రస్తుతం ఏం చేస్తున్నారు.. వృక్షాలను భక్షించేస్తున్నారు.. ఇంట్లో వెలుతురు రావడం లేదని చెట్లను కొట్టించేవారు కోకొల్లలు.. ప్రకృతి పరిరక్షణ దినోత్సవంలో భాగంగా నిడదవోలు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు చెట్టు విశిష్టతను తెలియజేసి ఇలా సేవ్ ట్రీ ఆకారంలో ఉండి అవగాహన కల్పించారు. - నిడదవోలు





ఏమిటమ్మా.. నీ సమస్య!

రాజమహేంద్రవరం సిటీ, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ఏమిటమ్మా నీ సమస్య.. నాకు చెప్పు పరిష్కరిస్తా అంటూ ఎస్పీ ఒక దివ్యాంగురాలి చెంతకు వచ్చారు. తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్‌కు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన మొత్తం 31 మంది జిల్లా ఎస్పీ నరసింహకిశోర్‌కు అర్జీలు అందించి వెళ్లారు. ఒక దివ్యాంగ మహిళ పీజీఆర్ఎస్‌కు వచ్చినా మెట్లు ఎక్కి లోపలకు వెళ్లలేని పరిస్థితి..ఈ విషయం తెలుసుకున్న ఎస్పీ నేరుగా ఆమె వద్దకే వచ్చి మాట్లాడి సమస్య తెలుసుకున్నారు. ఫ్రెండ్లీ పోలీస్ అంటే ఏంటో చేసి చూపించారు.



జయలక్ష్మి వచ్చేనా!

జయలక్ష్మి సొసైటీ శఠగోపం

(కాకినాడ,ఆంధ్రజ్యోతి)

ఉమ్మడి జిల్లాలో జయలక్ష్మి సొసైటీ కుంభకోణం బాధితులు ఈసురోమంటున్నారు. స్కాం జరిగి మూడేళ్లు దాటేసినా న్యాయం జరగక లబోదిబోమంటున్నారు. పోగొట్టుకున్న సొమ్ము చేతికి రాక విలవిల్లాడుతున్నారు. ఇంట్లో పిల్లల పెళ్లిళ్లు తదితర కారణాలకు చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక నరకయాతన పడుతున్నారు. సీజ్ చేసిన రూ.450 కోట్ల విలువైన ఆస్తుల్లో కొంతైనా వేలం వేసి చిన్న డిపాజిటర్లకు డబ్బులు చెల్లించే వీలున్నా సీఐడీ కనీసం ఆ దిశగా ప్రయత్నం చేయక పోవడంతో బాధితులు అల్లాడుతున్నారు. నష్టపోయిన వారికి చెల్లించడానికి కనీసం 40 శాతం రూ.200 కోట్లు మంజూరు చేయాలని కలెక్టర్ శాన్ మోహన్ సైతం లేఖ రాసినా ఉలుకూపలుకు లేదు. మరో పక్క డిపాజిటర్ల సొమ్ము రూ.43 కోట్లు కొట్టేసి లండన్ పారిపోయిన ఉదయ శంకర్‌ను సీఐడీ ఇప్పటికీ వెనక్కు రప్పించలేక పోయింది. దీంతో తమకెప్పుడు న్యాయం జరుగుతుందంటూ డిపాజిటర్లు రోదిస్తున్నారు.దీనిపై కలెక్టర్ శాన్‌మోహన్ వివరణ కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని,సాధ్యమైనంత వరకు భూముల వేలం లేదంటే రూ.200కోట్లు మంజూరయ్యేలా మరో సారి ప్రభుత్వంతో మాట్లాడతానని తెలిపారు.

సూత్రధారులు వీళ్లే..

కుంభకోణానికి ప్రధాన సూత్రదారులుగా జయలక్ష్మి సొసైటీ ఛైర్మన్ రాయవరపు సీతారామాంజనేయులు, వైస్ ఛైర్మన్ రాయవరపు బదరీ విశాలాక్ష్మి, డైరెక్టర్లు రాయవరపు జయమణి, చక్ర భాస్కరరావు, ప్రబల మల్లిఖార్జునరావు, మంగళంపల్లి వెంకట సుబ్రహ్మణ్యకుమార్, వారణాసి శాంతేశ్వరరావు, దూళ్ల శ్రీనివాస్, ఆర్ నా గేశ్వర రావు, జయశంకర్‌లుగా నిర్ధారించి నిందితులను అరెస్ట్ చేసి కోర్టుకు తరలించారు. 159 మంది నిందితులపై సీఐడీ కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచిం ది. వీరికి సంబంధించిన 98 ఆస్తులకు చెందిన రూ.450 కోట్ల విలువైన స్థిరాస్తులను సొసైటీ చొరవతో సీఐడీ సీజ్ చేసి కోర్టుకు సమర్పించింది. రుణాలు తీసుకున్న 235 మందిపై ట్రిబ్యునల్‌లో కేసు నమోదు చేయగా ఇప్పటి వరకు 40 మందిపై కోర్టులో నెంబర్ దాఖలైంది.

ఏళ్ల గడుస్తున్నా న్యాయమేది?

ఈ కుంభకోణానికి సంబంధించి ఇప్పటికీ బాధితులకు న్యాయం జరగలేదు. స్వాధీనం చేసుకున్న ఆస్తులను వేలం వేసి డిపాజిట్‌దారులకు చెల్లింపులు జరిగేలా సీఐడీ ప్రయత్నం చేయాలి. కానీ అదేదీ ఇంకా జరగలేదు. రెడ్ కార్నర్ నోటీసు ద్వారా ఉదయశంకర్‌ను అరెస్ట్ చేసి అప్పుడు వేలం వేయాలని సీఐడీ భావిస్తున్నా అది సాధ్యం కావడం లేదు. ఇదిలా ఉండగా బాధితులకు 40 శాతం కింద రూ.200 కోట్లు తక్షణం విడుదల చేయాలని గతేడాది అక్టోబరులో జిల్లా కలెక్టర్ శాన్‌మోహన్ డీజీపీకి లేఖరాశారు.తద్వారా చిన్న డిపాజిటర్లకు మేలు జరుగుతుందని వివరించారు. చిరు డిపాజిటర్లను దృష్టిలో ఉంచుకుని రూ.200 కోట్లు మంజూరు చేయడం పెద్ద కష్టమైన పనే కాదు.స్థిరాస్తుల వేలం లేదా తాత్కాలిక సర్దుబాటు కింద నిధులు మంజూరు చేసి డిపాజిటర్లకు చెల్లించాల్సి ఉండగా, సీఐడీ కనీసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం లేదు. గత నెలాఖరులోగా 25 శాతం మేర బాధితులకు నగదు పంపిణీ చేసే విధంగా కృషి చేస్తున్నట్టు పాలకవర్గం ప్రకటించినా జరగలేదు. దీంతో న్యాయం కోసం బాధితులు రోడ్డెక్కుతున్నారు. ఇప్పటికే 80మంది చనిపోయారు.కనీసం మృతి చెందిన కుటుంబాలను ఆదుకునేందుకు పాల కవర్గం,అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

ఎవరెవరు ఎంతిచ్చారు..

వాస్తవానికి బాధితుల్లో ఎక్కువగా రూ.లక్షలోపు డిపాజిట్‌దారులు 13,249 మంది ఉండగా రూ.32.72 కోట్లు చెల్లించాల్సి ఉంది. రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల్లోపు డిపాజిటర్లు 2,384 మంది ఉండగా రూ.37.83 కోట్లు చెల్లించాలి. రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల్లోపు 810 మంది ఉండగా వీరికి రూ.27.99 కోట్లు, రూ.5 లక్షల్లోపు బాధితులు 677 మందికి రూ.30.41 కోట్లు, రూ.5 లక్షలు ఆపైన 2,563 మంది ఉండగా వీరికి రూ.349 కోట్లు చెల్లించాలి.రూ.582 కోట్ల కుంభకోణంలో వైస్ ఛైర్మన్ విశాలాక్ష్మి ఒక్కరే ఎటువంటి సెక్యూరిటీ లేకుండా బినామీలతో సుమారు రూ.300 కోట్లు కొట్టేయడం గమనార్హం.

రూ.582 కోట్లు కొట్టేశారు...

కాకినాడ రూరల్‌లోని సర్పవరం జంక్షన్ ప్రధాన కేంద్రంగా 1999లో ఏర్పాటైన ది జయలక్ష్మి మ్యూచువల్ ఎయిడెడ్ మల్టీపర్పస్ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్ సంస్థ మూడున్నరేళ్ల కిందట ఖాతాదారులకు నిలువునా శఠగోపం పెట్టింది. అధిక వడ్డీల ఆశ చూపించి ఉమ్మడి తూర్పు, ఉమ్మడి పశ్చిమ, కృష్ణా, విశాఖ జిల్లా ల్లో 29 బ్రాంచిల ద్వారా 19,600 మంది నుంచి రూ.582 కోట్ల వరకు డిపాజిట్లు వసూలు చేసి బిచాణీ ఎత్తేసింది. బాధితుల ఆందోళనలతో జిల్లా సహకారశాఖ, సీబీసీఐడీ అధికారులు విచారణ పూర్తి చేసి రూ.582 కోట్ల మేర ఆర్థిక మోసానికి పాల్పడినట్టు గుర్తించారు. 348 పేజీల నివేదికను 2023లో ప్రభుత్వానికి అందించారు. 19 వేల మంది నుంచి రూ.458 కోట్లు డిపాజిట్లు సేకరించినట్టు, 2,245 మందికి రూ.455.78 కోట్లు రుణాలు ఇచ్చినట్లు తేల్చారు. రుణాల్లో కేవలం రూ.120 కోట్లకు మాత్రమే లెక్కలుండగా మిగిలి నవన్నీ బినామీ రుణాలుగా గుర్తించారు. ప్రధానంగా 49 మంది రుణాల కింద రూ.43.04 కోట్లు వైస్ ఛైర్మన్ విశాలాక్ష్మి మేనల్లుడు ఆకెళ్ల ఉదయశంకర్ నొక్కేశాడని గుర్తించారు.లండన్ పారిపోయిన ఉదయశంకర్‌ను రప్పించేందుకు సీఐడీ అధికారులు రెడ్‌కార్నర్ నోటీసు సైతం జారీ చేశారు.

- రూ.582 కోట్ల కుంభకోణం
- మూడేళ్లు దాటినా నేటికీ అంతే
- రూ.450 కోట్ల ఆస్తులు సీజ్
- అమ్మేసే వీలున్నా అడుగులు నిల్
- రోడ్డెక్కుతున్న బాధితులు
- డిపాజిటర్లు 19,600 మంది
- ఇప్పటికే 80 మంది మృతి
- రూ.200 కోట్లకు కలెక్టర్ ప్రయత్నం
- అయినా కానరాని స్పందన

సీఎం చంద్రబాబును కలుస్తాం..

త్వరలోనే సీఎం చంద్రబాబును కలుస్తాం. బాధితుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఆర్డినెన్స్ జారీ చేయాలి. ఇప్పటికీ ఒక్క కేసుకీ సేల్ ఆర్డర్ రాకపోవడంతో బాధితులు ఆందోళనలో ఉన్నారు. రూ.300 కోట్ల ఆస్తులపై ట్రిబ్యునల్‌కి వెళ్లగా 11 కేసులకు కోర్టు డిక్రీ ఇచ్చింది.తీర్పు తొందర్లో వస్తే వెంటనే ఆస్తుల వేలం నిర్వహిస్తాం.

- గంగిరెడ్డి త్రినాథరావు, సొసైటీ చైర్మన్



గోకవరంలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో బాధితుల సమస్యలు వింటున్న జేసీ చిన్నరామును

సమస్యల పరిష్కారానికే పీజీఆర్ఎస్

గోకవరంలో జేసీ చిన్నరాముడు

గోకవరం, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జేసీ చిన్న రాముడు అన్నారు.గోకవరం తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి హాజరై అర్జీలు స్వీకరించారు. 69 అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. వీటిలో 35 అర్జీలు సత్యసాయి తాగునీటి సరఫరా పథకం కార్మికులు నుంచి అందాయని తెలిపారు. కంటి చూపు పూర్తిగా లేదు. మరొక మనిషి సహాయం చేస్తేనే ముందుకు అడుగు పడేది. ఆలనా పాలనా చూసే వాళ్లు కరువయ్యారు. ప్రభుత్వ పింఛనుకు అన్ని అర్హతలున్నా ఆ భాగ్యం కలగడంలేదని గుమ్మళ్ల దొడ్డి గ్రామానికి చెందిన ఇంజరపు రాంబాబు వాపోయాడు. సుమారు 60 ఏళ్ల పైనుంచి ఎకరం 40 సెంట్లు బండి దారిని సాగు చేసుకుంటున్నా. ఇపుడు ఆ భూమిని వేరేవారికి అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి సార్ నాకు కాళ్లు అసలు పని చేయవు. ఎవరైనా ఎత్తుకొని తీసికెళ్తేనే నా వ్యవహారాలు చక్కబెట్టుకోగలను అని తంటికొండ గ్రామానికి చెందిన ముమ్మిడిశెట్టి రమేష్ అనే దివ్యాంగుడు జేసీ వద్ద తమ గోడు విలపించుకున్నాడు. కాళ్ళు చేతులు చచ్చుబడి పూర్తి దివ్యాంగుడైన తనకు ప్రభుత్వం నుంచి రూ.6 వేలు మాత్రమే అందుతున్నాయి. దయచేసి రూ.15 వేల పింఛను అందేలా చర్యలు తీసుకోవాలని అచ్చుతాపురం గ్రామానికి చెందిన కోలా శివాజీ వేడుకున్నాడు. తన భార్యను ప్రసవం నిమిత్తం గోకవరం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్తే అక్కడి వైద్యులు చేసిన ఆపరేషన్ వికటించి సుమారు ఏడాదిగా తన భార్య అనారోగ్యంతో బాధపడుతుందని ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఓ బాధితుడు జేసీ వద్ద లబోదిబోమన్నాడు. సుమారు 19 నెలలు నుంచి జీతాలందక కుటుంబ పోషణ కష్టతరంగా మారిందని సత్యసాయి తాగునీటి సరఫరా కార్మికులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. గోకవరంలో ప్రజలను భయభ్రాంతలకు గురి చేస్తున్న కోతులు, కుక్కల నివారణకు చర్యలు చేపట్టాలని జడ్పీటీసీ మాజీ సభ్యుడు పాలూరి బోస్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి బి.లక్ష్మీనారాయణ, డీఎంహెచ్‌వో కె.వెంకటేశ్వరరావు, డీసీహెచ్ఎస్ పద్మ, ఎంపీడీవో గోవింద్, ఇన్‌చార్జ్ తహశీల్దార్ పి.సాగర్ పాల్గొన్నారు.



కలెక్టరేట్‌కు 191 అర్జీలు

రాజమహేంద్రవరం రూరల్ జూలై 28 (ఆంధ్రజ్యోతి): జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు 191 అర్జీలు వచ్చాయని డీఆర్వో టి.సీతారామమూర్తి తెలిపారు.ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎంఆర్ఆర్.ప్రేమ్ కుమార్, ముఖ్యప్రణాళిక అధికారి ఎల్.అప్పలకొండ, డీఆర్‌డీఏ పీడీ మూర్తిలతో కలిసి అర్జీలు స్వీకరించారు.



ఏం చేద్దాం.. ఎటెళ్దాం!

- వైసీపీ కేడర్‌లో తీవ్ర అంతర్మథనం
- పెద్ద నేతల అవినీతి.. కేడర్‌లో అయోమయం
- ఐదేళ్ల దోపిడీపై అవాక్కవుతున్న ప్రజానీకం

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

వైసీపీ కేడర్‌లో అంతర్మథనం మొదలైంది. ఎన్నికల ముందే పార్టీ పెద్దల వైఖరితో దిగాలుపడిన పార్టీశ్రేణులు, నేతలు ఓటమి తర్వాత మరింత నిర్వీర్యమైపోయారు. వైసీపీ అధికారంలో ఉండగా చేసిన అవినీతి, అక్రమాలన్నీ సాక్షాధారాలతో బయటపడుతుండడం.. ఒక్కొక్కరూ జైలు పాలవుతుండడంతో తమ భవిష్యత్ ఏంటనే ఆలోచన క్యాడర్‌లో మొదలైంది. నేతల్లో నియోజకవర్గాల పునర్విభజన భయం పట్టుకుంది.2019 ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి పార్టీని గెలిపిస్తే జగన్ సీఎం అయిన తర్వాత క్యాడర్‌ను వదిలేశారు. వలంటీర్ల పేరుతో గ్రామ నేతల నెత్తిన కుంపటి పెట్టి విలువ లేకుండా చేశారు. స్థానిక సంస్థల ఆదా యాలను వేరే వాటికి మళ్లించి పాలకవర్గాలను నిర్వీర్యం చేశారు. దీంతో అప్పట్లోనే గ్రామ స్థాయి నుంచి కార్యకర్తల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది.. ఇప్పుడు అది పెరిగి పెద్దదైంది. మనం పార్టీ కోసం అంత చేస్తే మనం కోసం జగన్ ఏం చేయలేదనే ధోరణి పెరిగింది. దీంతో కేడర్ పార్టీకి దూరంగా ఉంటుంది. అప్పట్లో వైవీ సుబ్బారెడ్డిని గోదావరి జిల్లాల కోఆర్డినేటర్‌గా ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులపై కుంపటిలా పెట్టిన సంగతి తెలిసిందే. ఆయన వల్ల కొన్ని గ్రూపులు తయారయ్యాయి. తర్వాత మిథున్ రెడ్డిని కోఆర్డినేటర్‌గా నియమించగా ఆయన మైన్స్, ఇతర ఆదాయ మార్గాలపై దృష్టి పెట్టారు. నాడు ఇలా ఎవరికి వారు అవినీతికి పాల్పడడంతో నేడు కేడర్‌లో పట్టు లేకుండా పోయింది.గత ఎన్నికల్లో చాలా మంది తమకు ఏదో ఒక పార్టీ అంటూ ఉండాలి కదా అని స్థానిక రాజకీయాల వల్ల పనిచేశారు. చివరకు దారుణంగా వైసీపీ ఓడిపోయిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో చాలా మంది నేతలు మౌనందాల్చారు. పలువురు పార్టీలు మారారు. ఎమ్మెల్యేలు, ఎంపీలుగా పోటీ చేసిన వారు మాత్రం వారికి మరో ప్రత్యామ్నాయం దొరికే పరిస్థితి లేక ఏదో ఉన్నామనిపిస్తున్నారు. పూర్తిస్థాయిలో జనంలోకి రాలేకపోతున్నారు. వైసీపీ అధిష్ఠానం ఇటీవల ఏ పిలుపు ఇచ్చినా అసలు నేతలు పట్టించుకోకపోవడం గమనార్హం. కొంత మంది మాత్రమే ఏదో రోడ్డుపైకి వచ్చి మమ అనిపిస్తున్నారు. వారి వెంట కేడర్ ఉండడంలేదు.పైగా అధికార కూటమి ప్రభుత్వం గత అక్రమాలన్నీ ఆధారాలతో తవ్వుతుండడంతో ప్రజలతో పాటు పార్టీ శ్రేణులు అవాక్కవుతున్నాయి. ఇసుక, మైన్స్, మద్యం ఇలా అన్నింటా దోపిడీయే ప్రధానంగా సాగడం పట్ల ప్రజలు విస్మయం చెందుతున్నారు. నాటి అరాచకాలన్నీ గుర్తు చేసుకుని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల వద్దకు ఏ ముఖంతో వెళ్లాలో అర్థం కాని పరిస్థితిలో కేడర్ మునిగిపోయింది. అవకాశం ఇస్తే కూటమి వైపు చూస్తున్నారు.



ఓస్.. ఇంతేనా!

జిల్లాలో 10 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో భవనాలు 786 మాత్రమే

- పన్ను మదింపుపై సర్కారు ఆదేశాలు
- క్షేత్రస్థాయి పరిశీలనకు సూచన
- ప్రత్యేక బృందాల ఏర్పాటు
- తూతూ మంత్రంగా తనిఖీలు
- ఇష్టానుసారం నివేదికలు
- రాజానగరంలో 117
- రాజమండ్రి రూరల్‌లో 30
- విస్తుపోతున్న అధికారులు

ప్రభుత్వం చెబితే చేయాలా? మన దందా మనదే.. ? ఉన్నతాధికారులేమైనా వస్తారా.. చూస్తారా..? మనం చెప్పిందే వేదం.. మనం రాసిందే నివేదిక ఇదీ కిందిస్థాయి పంచాయతీ అధికారుల తీరు.. జిల్లాలో 10 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో కట్టిన భవనాల లెక్క తీసి పన్ను మదింపు చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో సదరు ఉద్యోగులు రంగంలోకి దిగారు.. తీరా వారిచ్చిన నివేదిక ప్రకారం తూర్పుగోదావరి జిల్లా మొత్తం కేవలం 786 భవనాలు మాత్రమే ఉన్నాయంట.. ఒకసారి ఉన్నతాధికారులు రంగంలోకి దిగితే అసలు లెక్క తేలుతుంది..

రాజమహేంద్రవరం రూరల్, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీల ఆదాయం పెంచే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది. పంచాయతీల పరిధిలో 10 వేలు చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన అన్ని రకాల భవనాలకు సంబంధించి పన్నులు పరిశీలించాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. నిబంధనల ప్రకారం కొలతలు వేసి పన్ను మదింపు చేశారా లేక అవకతవకలు జరిగాయా అన్నదానిపై క్షేత్ర స్థాయిలో భవనాలు పరిశీలించి మరలా పన్ను మదింపు చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో జిల్లా పంచాయతీ అధికారి శాంతామణి పక్క మండలాల డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులను బృందాలుగా ఏర్పాటు చేశారు.క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లి భవనం స్థితిగతులు, ప్లాన్ ప్రకారం నిర్మాణాలు చేపట్టారా.. వాటికి అనుగుణంగా పన్ను మదింపు చేశారా అన్న విషయాలను లోతుగా పరిశీలించి ఫొటోలు సంబంధిత యాప్‌లో అప్‌లోడ్ చేయాలంటూ పేర్కొన్నారు. భవనాల పన్ను మదింపులో తేడాలు పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేశారు. అక్కడ వరకు బాగానే ఉంది. అయితే జిల్లా పంచాయతీ అధికారి ఇచ్చిన ఉత్తర్వుల్లో జిల్లాలో 10 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న నిర్మాణాలు మొత్తం 786 భవనాలు మాత్రమే పేర్కొనడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనపర్తి మండలంలో 92 అసెస్‌మెంట్లు, బిక్కవోలు మండలంలో 24, చాగల్లు మండలంలో 94, దేవరపల్లి మండలంలో 94, గోకవరం మండలంలో 13, గోపాలపురం మండలంలో 29, కడియం మండలంలో 52, కోరుకొండ మండలంలో 18, కొవ్వూరు మండలంలో 14, నల్లజర్ల మండలంలో 40, నిడదవోలు మండలంలో 19, పెరవలి మండలంలో 24, రాజమహేంద్రవరం రూరల్ మండలంలో 30, రాజానగరం మండలంలో 117, రంగంపేట మండలంలో 31, సీతానగరం మండలంలో 9, తాళ్ళపూడి మండలంలో 25, ఉండ్రాజవరం మండలంలో 20 ఉన్నాయి.ఈ లెక్క ఎలా తేల్చారన్నది ప్రస్తుతం ప్రశ్నగా ఉంది. దీనిపై డీపీవో శాంతామణిని ప్రశ్నించగా జిల్లా వ్యాప్తంగా 10 వేలు చదరపు అడు గుల విస్తీర్ణంలో నిర్మించిన భవనాల జాబితా పంచాయతీ రాజ్ కమిషనరేట్ కార్యాలయం నుంచి వచ్చిందని చెప్పడం గమనార్హం.

ఇదీ రిటైర్డ్ ఉద్యోగుల మాట..

రాజమహేంద్రవరం రూరల్, రాజానగరం నియోజకవర్గం పరిధిలోనే ప్రైవేటు పాఠశాలలు, కల్యాణ మండ పాలు, వ్యాపార సముదా యాలు, పరిశ్రమలు, తదితర భవనాలే వందల సంఖ్యలో ఉంటాయని ఆ శాఖకు చెందిన రిటైర్డ్ ఉద్యోగులే చెబుతున్నారు. స్వర్ణ పంచాయతీ యాప్‌లో కొన్ని భవనాలు నమోదు చేయలేదా.. లెక్క తప్పిందా.. లేక తప్పించారా... అన్న దానిపై ఉన్నతాధికారులు దృష్టి సారిస్తే ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు ఆదాయం చేకూరుతుందని పలువురు చెబుతున్నారు.

కడియపులంక సర్పంచ్ పదవికి ఆగస్టు 10న ఉప ఎన్నిక

కడియం, జూలై 28(ఆంధ్రజ్యోతి): మేజర్ గ్రామ పంచాయతీ కడియపులంక సర్పంచ్ ఉప ఎన్నికకు నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని నోటిఫికేషన్ విడుదల చేసినట్టు ఎంపీడీవో రమేష్ సోమవారం తెలిపారు. సర్పంచ్ అమ్మాణీ దురదృష్టవశాత్తు మృతి చెందడంతో ఎన్నిక అనివార్యమైంది. దీంతో ఉపసర్పంచ్ పాటంశెట్టి రాంజీ ఇన్‌చార్జి సర్పంచ్‌గా ఉన్నారు. ఎన్నికలు నిర్వహించాలంటూ పలువురు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఉత్తర్వులు జారీ చేశారు. కడియపులంక పంచాయతీ కడియపులంక, బుర్రిలంక, వెంకయ్యపేట పరిధిలో 15,153 మంది ఓటర్లున్నారు. ఈ నెల 30, 31, వచ్చే నెల 1వ తేదీ వరకు ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల ప్రక్రియ జరుగుతుందన్నారు.2వ తేదీ ఉదయం 8 గంటల నుంచి నామినేషన్ల పరిశీలన, 3, 4 తేదీల్లో అప్పీలు, 5వ తేదీ 3 గంటల్లోపు నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అభ్యర్థుల జాబితా ప్రకటిస్తారన్నారు. 10వ తేదీ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎన్నిక నిర్వహించగా 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభిస్తారు.



పెరుగుతూ..తగ్గుతూ.. గోదావరి

నన్నయ వర్శిటీ భవనాలకు కొత్త పేర్లు

6



పర్యావరణహితమైన నానో ఎరువులు మార్కెట్లోకి వచ్చి చేరాయి. వీటిని వినియోగించడం వల్ల రైతులకు ముందుగా బరువు భారం తగ్గుతుంది. బస్తా ధరతో పోలిస్తే రేటు కూడా బహు తక్కువే. మారుతున్న కాలానికి అనుగుణంగా నానో ఎరువుల వినియోగాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టింది. నానో ఎరువుల డబ్బాలను రైతులు జేబులో పెట్టుకుని సులువుగా మోసుకుని పంట పొలాలకు వెళ్లవచ్చు.





నానో ఎరువులు

మార్కెట్‌లోకి వచ్చేశాయోచ్!

పర్యావరణ హితం.. ఖర్చు తక్కువ

తగ్గనున్న బరువు భారం

అమలాపురం రూరల్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): నైరుతి రుతుపవనాలు పలకరించడంతో కోనసీమతో పాటు కాకినాడ, తూర్పు గోదావరి జిల్లాల్లో రైతులు తొలకరి పంటలో నిమగ్నమయ్యారు. అధిక దిగుబడులు సాధించేందుకు అనేక రకాల రసాయన ఎరువులను కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటివరకు వినియోగిస్తున్న ఎరువుల బస్తాబరువు 50 కిలోలు. మార్కెట్ నుంచి ఇంటికి అక్కడి నుంచి పొలానికి ఆ బస్తాలను మోసుకువెళ్లేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎరువుల బస్తాలను తరలించుకునేందుకు కూలీలకు, వాహన ఖర్చులకు అదనపు ఆర్థిక భారం మోయాల్సి వస్తోంది. బస్తాలోని ఎరువులను పంట పొలాల్లో చల్లిన తర్వాత నీటి తడులు ఎక్కువైనా, నీరు అందకపోయినా ఎరువు వృథా అవుతుంది. వీటితో ఆ పరిస్థితి మాత్రం ఉండదు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నానో ఎరువుల వినియోగంపై ప్రధానంగా దృష్టి సారించింది. రైతులు నానో ఎరువులు వినియోగించేలా చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. దీంతో జిల్లాలోని పలు వ్యవసాయ సహకార ప్రాథమిక సంఘాలకు నానో యూరియా, నానో డీఏపీలను రైతులకు అందుబాటులో ఉంచారు. అవగాహన లోపంతో రైతులు ఇంకా యూరియా బస్తాలనే భారంగా మోసుకు వెళ్తున్నారు. పక్క రైతులు ఎవరైనా నానో ఎరువులు వాడిన తర్వాత వినియోగిద్దాం అన్న భావన ఇంకా ఉంది. నానో ఎరువులు వినియోగించడం వల్ల కలిగే లాభాలను అవగాహన సదస్సుల ద్వారా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు వివరిస్తున్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్నాం



ప్రవీణ్, వ్యవసాయాధికారి, అమలాపురం

నానో ఎరువులను వినియోగించడం వల్ల నేలకు ఏ విధమైన నష్టం జరగదు. పర్యావరణానికి నష్టం వాటిల్లదు. వీటిని స్ప్రేయర్ల ద్వారా, డ్రోన్ల ద్వారా సులువుగా పంటపై పిచికారీ చేసుకోవచ్చు. తద్వారా మొక్కకు నేరుగా 46 శాతం నత్రజని అందుతుంది. రైతులకు ఆర్థిక భారంతో పాటు శారీరక శ్రమ తగ్గుతుంది. రైతులకు అందుబాటులో ఉండేలా మండల పరిధిలోని వన్నెచింతలపూడి, రంగాపురం పీఏసీఎస్‌లలో నానో ఎరువులను అందుబాటులో ఉంచాం. యూరియా బస్తా ధర రూ.1457.29 కాగా కేంద్ర ప్రభుత్వం బస్తా ఒక్కింటికీ రూ.1190.79 సబ్సిడీగా ఇస్తుంది. తద్వారా రూ.266.50కే అందుతుందని చాలా మంది రైతులకు తెలియదు.

ధరలు కూడా తక్కువే...

మార్కెట్‌లో 50 కిలోల యూరియా బస్తా ధర రూ.266 ఉంది. డీఏపీ బస్తా ధర రూ.1,350. వీటిని పొలాల వద్దకు మోసుకు వెళ్లేందుకు రైతులకు అదనంగా ఖర్చవుతుంది. అదే నానో డీఏపీ 500 మిల్లీ లీటర్ల ధర కేవలం రూ.625 మాత్రమే. నానో యూరియా 500 మిల్లీ లీటర్ల ధర రూ.265. వీటిని సులువుగా పొలాలకు తీసుకువెళ్లి పిచికారీ చేసుకోవచ్చు.



ఆటపాటలతో అభ్యాసం

బాల్యానికి భరోసా ఇచ్చేలా, చిన్నారులు ఆరోగ్యంగా ఎదిగేలా ప్రభుత్వం చర్యలు

అంగన్వాడీ కేంద్రాలకు ప్రత్యేక పుస్తకాల సరఫరా

సామర్లకోట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): బాల్యానికి భరోసా ఇవ్వడంతో పాటు వారు మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యంగా ఎదిగేలా ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లో మార్పులకు శ్రీకారం చుట్టింది. జాతీయ విద్యా విధానం, జాతీయ పాఠ్య ప్రణాళికల్లో భాగంగా మహిళా- శిశు సంక్షేమ శాఖ, పాఠశాల విద్యా శాఖ సంయుక్తంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నవచేతన, ఆధార్ శిల అనే రెండు పుస్తకాలను రూపొందించి అంగన్వాడీ కేంద్రాలకు పంపింది. వీటిలోని అంశాలను ఆయా కేంద్రాల కార్యకర్తలు, సహాయకులు అమలు చేయడంతో పాటు చిన్నారుల తల్లిదండ్రులకు వివరించాల్సి ఉంది.

శిక్షణ ఇచ్చి పర్యవేక్షిస్తున్నాం

ప్రభుత్వం పంపిణీ చేసిన ఈ రెండు పుస్తకాలను అంగన్వాడీ కార్యకర్తలకు అందించాము. వీటిలోని అంశాలపై కార్యకర్తలకు, సహాయకులకు శిక్షణ ఇచ్చాము. కేంద్రాల్లో రోజూవారీ కార్యక్రమాల అమలు తీరును పర్యవేక్షిస్తున్నాం.

జి.ఉష, సీడీపీవో
ఐసీడీఎస్ ప్రాజెక్టు, సామర్లకోట



నవచేతన పుస్తకంలో పిల్లల ఎదుగుదల, అభివృద్ధి, పోషణ, ఆరోగ్యంలతో పాటు విద్యాపరమైన అంశాలను పొందుపరిచారు. పసిబిడ్డల పెంపకంలో తల్లి, కుటుంబ సభ్యులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వారితో ఎలా ప్రవర్తించాలి, చిట్టి బుర్రలకు అర్థమయ్యేలా కబుర్లు, కథలు ఎలా చెప్పాలి అనే విషయాలను ఫొటోలతో సహా ఈ పుస్తకంలో పొందుపరిచారు. చిన్నారికి మూడేళ్ల వయసు వచ్చే వరకు ఏం చేస్తే వారు శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యకరంగా పెరుగుతారో కూడా వివరించారు. పిల్లలకు ఏ నెలలో ఎలాంటి అంశాలు నేర్పించాలో విశదీకరించారు. ఇందులోని అంశాలపై అంగన్వాడీ టీచర్ తమ వద్దకు వచ్చే బాలింతలకు అవగాహన కల్పించాలి.



ఆధార్ శిల పుస్తకంలో పిల్లల సమగ్రాభివృద్ధికి అవసరమైన అంశాలను ఆటల ద్వారా అభ్యాసం చేయించడం, సామాజిక నైపుణ్యాలు పెంపొందించేలా అంశాలను రూపొందించారు. అంతేగాక అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే మూడు నుంచి ఆరేళ్ల వయసు పిల్లలకు వినోదాత్మకంగా పాఠాలు ఎలా బోధించాలో కూడా వివరించారు. పాఠాలు చెప్పే విధానం మొత్తం ఆటలు ఆడించే ప్రక్రియగా ఉంటుంది.

నన్నయ్య వర్సిటీ భవనాలకు కొత్త పేర్లు



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ముఖద్వారం

- నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని భవనాల పేర్లు మార్పు
- కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్‌లలోని భవనాలకూ నూతన నామాలు
- సంఘసంస్కర్తలు, స్వాతంత్ర్య సమరయోధులు, వివిధ రంగాల్లో ప్రముఖుల పేర్లు పెట్టేలా ఏర్పాట్లు

దివాన్‌చెరువు, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గోదావరి జిల్లాల విద్యార్థుల ఉన్నత విద్య అవసరాలను తీర్చడానికి స్థాపించబడిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని ఇక్కడి ప్రాంగణంతో బాటు కాకినాడ, తాడేపల్లిగూడెం ప్రాంగణాలలోని పలు భవనాలకు నూతన నామకరణాలు చేయనున్నట్టు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. సంఘసంస్కర్తలు, స్వాతంత్ర్య సమరయోధులతోబాటు వివిధ రంగాల ద్వారా సమాజానికి విశేష సేవలందించిన కొంతమంది ప్రముఖుల పేర్లను ఆయా భవనాలకు నామకరణం చేయాలని విశ్వవిద్యాలయం అధికార వర్గాలు నిర్ణయించుకున్నట్టు సమాచారం. నన్నయ విశ్వవిద్యాలయం స్థానిక ప్రాంగణంలోని కేంద్ర పరిపాలనా భవనానికి సంకల్ప సదన్ అని, ఎమినిటీస్ సెంటర్‌కు సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం, ఇంటర్నేషనల్ వసతిగృహానికి ప్రఖ్యాత ఉద్యమకారుడు భగత్‌సింగ్ సదన్‌గా నామకరణం చేయనున్నారు. అలాగే ఉపకులపతి బంగ్లాకు శ్వేతసౌధగానూ బాలికల వసతిగృహానికి ప్రాణహితగానూ, బాలికల వసతిగృహం మరో భవనానికి కల్పనాచావ్లా పేరును, బాలుర వసతిగృహానికి వశిష్ట వసతి గృహంగానూ, బాలుర వసతిగృహం-2కు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేరు పెట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. సైన్స్ భవనానికి ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ పేరును, ఇంజనీరింగ్ వర్క్‌షాప్‌లకు కాటన్‌దొరగా గోదావరి ప్రజలు అభిమానించే ఇంజనీర్ సర్ ఆర్థర్ కాటన్ పేరును, ఇంజనీరింగ్ కళాశాల భవనానికి భారతదేశపు ప్రఖ్యాత ఇంజనీర్ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య పేరును, కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ భవనానికి రతన్‌టాటా పేరును, మల్టీపర్పస్ సెంటర్‌కు సధర్మసదన్‌గా పేర్లు పెట్టనున్నారు. ఇక నన్నయ విశ్వవిద్యాలయం కాకినాడ ప్రాంగణంలోని గ్రంథాలయానికి నారాయణభట్టు విహార్‌గాను, రెండు బాలికల వసతిగృహాలకు జయసంహిత, వసుంధరగా నామకరణం చేయనున్నారు. అలాగే తాడేపల్లిగూడెంలోని నన్నయ ప్రాంగణంలోని బాలికల వసతిగృహానికి నిత్యాన్నదాత్రి డొక్కా సీతమ్మ పేరును నామకరణం చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఈ విషయాలను విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ వద్ద ఆంధ్రజ్యోతి ప్రస్తావించగా ఈ విధంగా త్వరలో నామకరణాలు చేయనున్నట్టు ధ్రువీకరించారు.

నేటి నుంచి పెద్దాపురం నవోదయలో ఆటల పండుగ

పెద్దాపురం, జూలై 28 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పెద్దాపురంలోని పీఎంశ్రీ జవహర్ నవోదయ విద్యాలయలో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు ఆటల పండుగ నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ బి.సీతాలక్ష్మి తెలిపారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి సుమారు 450 మంది విద్యార్థులు హాజరవుతారని పేర్కొన్నారు.

అన్నప్రసాద ట్రస్టుకు రూ.1,01,116 విరాళం

అయినవిల్లి, జూలై 28(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరానికి చెందిన కొమ్మిశెట్టి లోవ మాధవి కుటుంబ సమేతంగా అయినవిల్లి విఘ్నేశ్వరస్వామిని సోమవారం దర్శించుకున్నారు. విఘ్నేశ్వర అన్నప్రసాద ట్రస్టుకు రూ.1,01,116 విరాళంగా సమర్పించారు. మాధవి కుటుంబానికి ఆలయార్చకులు వేదాశీర్వచనం అందజేసి శేషవస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. దాతను ఈవో అల్లు వెంకటదుర్గాభవానీ అభినందించారు.

పెరుగుతూ.. తగ్గుతూ

- గోదావరి వరద ప్రవాహం
- 5,85,246 క్యూసెక్కులు సముద్రంలోకి విడుదల
- ప్రస్తుతం ధవళేశ్వరం వద్ద 10.9 అడుగుల నీటిమట్టం



ధవళేశ్వరం వద్ద గోదావరి వరద ప్రవాహం

ధవళేశ్వరం, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ఎగువ పరివాహకంలో కురిసిన వర్షాలు వల్ల వస్తున్న వరదనీటితో భద్రాచలం వద్ద తగ్గుతున్న గోదావరి మరలా పెరిగి ప్రవహిస్తుండగా ధవళేశ్వరం వద్ద వరద ఉధృతి స్వల్పంగా తగ్గుముఖం పడుతోంది. సోమవారం ఉదయం 6లక్షల క్యూసెక్కులను కాటన్ బ్యారేజ్ నుంచి సముద్రంలోకి విడుదల చేయగా, సాయంత్రానికి 5,85,246 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో ధవళేశ్వరం వద్ద గోదావరి నీటి మట్టం 10.90 అడుగులుగా నమోదయింది. ఎగువన భద్రాచలం వద్ద ఆదివారం సాయంత్రానికి తగ్గుముఖం పట్టిన నీటి మట్టం 34.50 అడుగులకు చేరుకోగా లక్ష్మీ బ్యారేజ్ నుంచి విడుదల చేసిన వరద నీటితో రాత్రి నుంచి పెరుగుతూ సోమవారం సాయంత్రానికి 36.10 అడుగులుగా నమోదయింది. ఇది మరో నాలుగు, లేదా ఐదు పాయింట్ల మేర పెరిగి ఆపై తగ్గుముఖం పట్టవచ్చని అధికారులు అంచన. వర్షాలు తగ్గుముఖం పట్టి ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో కాటన్ బ్యారేజ్ నుంచి డెల్టా కాలువలకు నీటి విడుదలను పెంచారు. తూర్పు డెల్టాకు 3700క్యూసెక్కులు, మధ్యడెల్టాకు 2400 క్యూసెక్కులు, పశ్చిమడెల్టాకు 6000క్యూసెక్కులు చొప్పున విడుదల చేస్తున్నారు.

వేటకు వెళ్లి మత్స్యకారుడి మృతి



సత్యారావు మృతదేహం

ధవళేశ్వరం, జూలై 28(ఆంధ్రజ్యోతి): గోదావరిలో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడు ప్రమాదవశాత్తూ మృతి చెందాడు. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. స్థానిక జాలరిపేటకు చెందిన నవదాల సత్యారావు (45)కు భార్య, ఇద్దరు పిల్లలు. కుటుంబ పోషణకు ఎప్పటిలాగే తోటి మత్స్యకారులతో కలిసి సోమవారం తెల్లవారుజామున కాటన్ బ్యారేజ్ వద్ద వేటకు వెళ్లాడు. సత్యారావు బ్యారేజ్ దిగువున ఉన్న పాత ఆనకట్ట స్కవర్ స్లూయిజ్ మీదుగా నడిచి వెళుతూ ప్రమాదవశాత్తూ స్కవర్ స్లూయిజ్ గేట్లు ఉండే రాతి కట్టడంలోకి పడిపోయాడు. ఆ ప్రాంతం ఇరుకుగా ఉండి వరద నీటితో నిండి ఉండడంతో పైకి రాలేక ప్రాణాలు కోల్పోయాడు. అక్కడే ఉన్న మత్స్యకారులు గమనించి రక్షించే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. మత్స్యకారుల సమాచారంతో పోలీసులు, బంధువులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ మేరకు మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ధవళేశ్వరం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గోదావరిలో చేపల వేటతో జీవనం సాగించే సత్యారావు అదే గోదావరికి బలైపోయాడని తమ కుటుంబానికి దిక్కెవరంటూ భార్య దుర్గ కన్నీరుమున్నీరైంది. ఈ ఘటనతో జాలరిపేట విషాదంలో మునిగిపోయింది.

సిలబస్ రూపకల్పనలో మార్పులు అవసరం

ఎఫ్‌డీపీలో జేఎన్టీయూకే వీసీ ప్రొఫెసర్ సీఎస్ఆర్కే ప్రసాద్



జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వీసీ ప్రసాద్, అతిథులు

జేఎన్టీయూకే, జూలై 28(ఆంధ్రజ్యోతి): నూతన విద్యావిధానం ప్రకారం అధ్యాపకులు సిలబస్ రూపకల్పనలో తగిన మార్పులు చేసుకోవాలని, విద్యానాణ్యతను మెరుగుపర్చే దిశగా పరిశ్రమల అనుసంధానాన్ని పెంపొందించాలని వర్శిటీ ఉపకులపతి ప్రొఫెసర్ సీఎస్ఆర్కే ప్రసాద్ సూచించారు. కాకినాడ జేఎన్టీయూ, వరంగల్‌లోని ఎలక్ట్రానిక్స్ ఐసీటీ అకాడమీ సంయుక్తంగా మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎంఈఐటీవై) భారత ప్రభుత్వ సహకారంతో లెవరేజింగ్ ఓబీఈ ఫర్ కంటిన్యూస్ క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్ ఇన్ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ అనే అంశంపై వారం రోజుల పాటు నిర్వహించనున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం సోమవారం ప్రారంభమైంది. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి వీసీ సీఎస్ఆర్కే ప్రసాద్, అతిథులు ప్రారంభించిన అనంతరం అవుట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ ప్రాముఖ్యతను వీసీ వివరించారు. ఎఫ్‌డీపీ కోఆర్డినేటర్ జీవీఆర్ ప్రసాదరాజు మాట్లాడుతూ అధ్యాపకులు పరిశోధన, ప్రాజెక్టు ఆధారిత బోధనపై దృష్టిపెట్టాలని సూచించారు. ఎలక్ట్రానిక్స్, ఐసీటీ అకాడమీ చీఫ్ ఇన్వెస్టిగేటర్ పి.రాధాకృష్ణ ఆన్‌లైన్‌లో అధ్యాపకులనుద్దేశించి మాట్లాడగా ఈసీఈ విభాగాధిపతి, ఎఫ్‌డీపీ సమన్వయకర్త డాక్టర్ బి.లీలాకుమారి ఆధ్వర్యంలో నిర్వహించగా రిసోర్సుపర్సన్లుగా శరత్‌బాబు, వేణుగోపాల్, ప్రిన్సిపాల్ మోహన్‌రావు, డైరెక్టర్లు బాలాజీ, కృష్ణప్రసాద్, రవీంద్ర, 135 మంది అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీమూల భావనారాయణుడికి వెండి మకర తోరణం



సర్పవరం జంక్షన్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం సర్పవరంలోని రాజ్యలక్ష్మీ సమేత భావనారాయణస్వామికి విశాఖ ఎస్ఆర్ పురానికి చెందిన వెంకటాచార్య వైదిక సంస్థానం నిర్వాహకుడు సాతులూరి గోపాలకృష్ణమాచార్యులు రూ.12 లక్షలు విలువచేసే పది కిలోల వెండి మకర తోరణం చేయించారు.సోమవారం దీనిని ఈవో తలాటం వెంకట సూర్యనారాయణ సమక్షంలో శ్రీమూల భావనారాయణ స్వామికి అందజేశారు. దాతకు స్వామివారి ప్రసాదం, చిత్రపటం అందజేశారు. కార్యక్రమంలో పుల్ల శ్రీరాములు, మామిడాల శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

సీఎస్ఆర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు రూ.19.94 కోట్ల జరిమానాలు

కాకినాడ ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ ప్రశ్నకు కేంద్రం సమాధానం

కలెక్టరేట్ (కాకినాడ), జూలై 28 (ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిబంధనలు ఉల్లంఘించినందుకు దేశవ్యాప్తంగా 30 ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీలకు మూడు సంవత్సరాల్లో రూ.19.94 కోట్లు జరిమానా విధించినట్టు కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. సీఎస్ఆర్ అమలు, నిబంధనలపై సోమవారం కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చింది. ఏపీలో వివిధ కంపెనీల నుంచి సీఎస్ఆర్ నిధుల వ్యయం గణనీయంగా పెరిగినట్టు తెలిపిందన్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.663.50 కోట్లు, 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.986.77 కోట్లు, 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.1,129.75 కోట్లు ఖర్చు చేసినట్టు వెల్లడించారు. అర్హత కలిగిన సంస్థలు తమ సగటు లాభాల్లో కనీసం రెండు శాతం సామాజిక కార్యక్రమాలకు కేటాయించాలని, అలా ఖర్చు చేయని నిధులను ప్రభుత్వం నిర్దేశించిన ఖాతాల్లోకి మళ్లించాలని మంత్రిత్వ శాఖ సూచించిందని ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ పేర్కొన్నారు.

సామర్లకోట మునిసిపాలిటీ ఇన్‌చార్జి చైర్‌పర్సన్‌గా సునేత్రాదేవి

సామర్లకోట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా సామర్లకోట మున్సిపాలిటీ ఇన్‌చార్జి చైర్‌పర్సన్‌గా వైస్ చైర్‌పర్సన్ గోకిన సునేత్రాదేవిని నియమిస్తూ సోమవారం రాత్రి డీఎంఏ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. నాలుగేళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా వ్యవహరించిన వైసీపీకి చెందిన జి.అరుణపై అదే పార్టీకి చెందిన 26 మంది కౌన్సిలర్లు అవిశ్వాసం ప్రకటించిన విషయం విదితమే. తదుపరి పరిణామాల్లో అరుణ చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేయడం, కేవలం మూడు రోజుల్లోనే ఉపసంహరించుకోవడం వంటి పరిణామాలు జరిగాయి. దీంతో మూడు నెలలుగా కౌన్సిల్ సమావేశాలు జరగట్లేదు. తాను విదేశీ పర్యటనకు వెళ్తున్నానని, రెండు నెలలు వరకు కౌన్సిల్‌కు హాజరు కాలేనని అరుణ మున్సిపల్ కమిషనరుకు లేఖ రాసినట్టు తెలిసింది. దీంతో ఆమె విదేశాల నుంచి తిరిగి వచ్చే వరకు కౌన్సిల్ సాధారణ, అత్యవసర సమావేశాల నిర్వహణకు పరిపాలనాపరంగా అడ్డంకులు ఉండకుండా ఇన్‌చార్జి చైర్‌పర్సన్‌గా సునేత్రాదేవిని నియమించారు. దీనిపై కమిషనరు శ్రీవిద్యను వివరణ కోరగా ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందాయని చెప్పారు.

రాజ్యాధికారానికి దూరం చేసే కుట్రే వర్గీకరణ

ఆర్‌పీసీసీఎస్ జాతీయ అధ్యక్షుడు రత్నాకర్

రామచంద్రపురం(ద్రాక్షారామ), జూలై 28(ఆంధ్రజ్యోతి): దళితులను శాశ్వతంగా రాజ్యాధికారం చేపట్టకుండా దూరం చేసేందుకు ఎస్సీ వర్గీకరణ పేరుతో దేశవ్యాప్తంగా రాజకీయ కుట్ర జరుగుతోందని ఆర్‌పీసీసీఎస్ జాతీయ అధ్యక్షుడు రత్నాకర్ అన్నారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితులంతా కలసి ఉంటే రాజ్యాధికారం వైపు చూసే అవకాశం ఉంటుందని ఎస్సీ వర్గీకరణ పేరుతో ఐక్యతను దెబ్బతీస్తున్నారన్నారు. దీనికి అన్ని పార్టీలు మద్దతు పలుకుతున్నాయన్నారు. దేశ చరిత్రలోనే ఇంత కుట్ర జరగలేదన్నారు. ముఖ్యంగా మాదిగల ఐక్యతపై దాడి జరుగుతోందన్నారు. ఎస్సీ జాబితాలో 1108 కులాలు ఉన్నాయని, దేశంలో ఎస్సీ సామాజిక వర్గంలో సొంతంగా పార్టీ పెట్టి రాజ్యాధికారం చేపట్టిన కులం చమార్(మాదిగలు)మాత్రమేనన్నారు. చమార్‌లు మిగిలిన ఎస్సీ కులాలకు సొంతంగా రాజ్యాధికారం చేపట్టాలనే ఆలోచన కల్పించారన్నారు. చమార్‌లను దెబ్బకొట్టితే తప్ప ఉత్తర భారతదేశంలో బీజేపీ గెలిచే పరిస్థితులు లేవని చమార్‌లకు చెందిన బీఎస్పీని దెబ్బకొటేందుకు ఎస్సీ వర్గీకరణ తెరపైకి తీసుకువచ్చారన్నారు. కాన్షీరామ్, మాయావతితో పాటు చమార్‌లకు చెందిన పలువురు రాష్ట్రాల ముఖ్యమంత్రులుగా పనిచేశారన్నారు. రిజర్వేషన్లు పేరుతో 100 మందికి నలుగురు మాత్రమే లబ్ధి పొందుతున్నారని ఈ నాలుగు సమంగా పంచుతామంటున్నారని అన్నారు. దళితులంతా గమనించాలన్నారు. తాను దేశవ్యాప్తంగా శాంతియుతంగా పోరాటం చేస్తున్నానని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని మాలలు కళ్లు తెరచి ఈ పోరాటంలో పాల్గొనాలని కోరారు.

ఎల్‌హెచ్‌ఎంఎస్.. చోరీలకు నో ఛాన్స్!

- తాళం వేసి ఉన్న ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలు
- లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టంతో అదుపు
- సీసీ కెమెరాలతో పట్టుకునే అవకాశం
- అవగాహన కల్పిస్తున్న పోలీసులు



ఎల్‌హెచ్‌ఎంఎస్ పరికరం



కాకినాడ క్రైం, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లో ఇటీవల దొంగతనాలు పెరిగిపోయాయి. ముఖ్యంగా తాళం వేసి ఉన్న ఇళ్లు గుల్ల అయిపోతున్నాయి. ఈ తరహాలోనే ద్విచక్ర వాహనాల దొంగతనాలు, చైన్‌స్నాచింగ్‌లు యథేచ్ఛగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల ఇంటి దొంగతనాలు, చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడే ముఠాలను కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ ఆధ్వర్యంలో కాకినాడ ఎస్‌డీపీవో దేవరాజ్ మనీష్ పాటిల్ పర్యవేక్షణలో, క్రైం సీఐ వికృష్ణ సిబ్బందితో కలిసి పట్టుకుని అధిక మొత్తంలో బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఇటీవల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇళ్లలో చోరీల కు పాల్పడే దొంగలను పోలీసులు పట్టుకున్న సంఘటనలు జరిగాయి. పోలీస్ శాఖ అత్యాధునిక సాంకేతికత ఉపయోగించి నేరాలను చేధించి నిం దితులను పట్టుకుంటున్నారు. అయితే ముందస్తు జాగ్రత్త చర్యలు పాటిస్తే నేరాలను కట్టడి చేయవచ్చని స్పష్టం చేస్తున్నారు. లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్‌ఎంఎస్)పై అవగాహన కల్పిస్తున్నారు.

ఎల్‌హెచ్‌ఎంఎస్ ఉపయోగం ఏంటి?

దూర ప్రాంతాలకు ఎక్కువ రోజులు ఉండే విధంగా ఇళ్లకు తాళం వేసి వెళ్లే సమయంలో ఆయా ప్రాంతాల వాసులు సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారం తెలియపరిస్తే ఆ ఇంటికి పోలీసులు ఉచితంగా లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్‌ఎంఎస్) కెమెరాలను అమర్చుతారు. తద్వారా విలువైన బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, నగదు, డాక్యుమెంట్‌లు దొంగల బారిన పడకుండా కాపాడుకోవచ్చు. ఎల్‌హెచ్‌ఎంఎస్ కెమెరాలు అమర్చడం ద్వారా తాళం వేసిన ఇంటిలో దొంగలు పడితే ఆ సమాచారం సంబంధిత పోలీస్ అధికారికి, పోలీస్ కంట్రోల్ రూమ్‌కు, అలాగే ఆ ఇంటి యజమానికి అలారం సిస్టం ద్వారా తెలుస్తోంది. దీంతో వెంటనే దొంగలను సులువుగా పట్టుకోవచ్చు. అలాగే ముఖ్యంగా దూర ప్రాంతాలకు వెళ్లేవారు ఇంటి బయట గేటుకు గాని, మెయిన్ డోర్‌కుగాని వేసే తాళం కప్పలు కనబడకుండా జాగ్రత్త పడాలి. ఇంటి బయట గేటులకు తాళం కనిపించే విధంగా వేస్తే యజమానులు ఇంటిలో లేరని గ్రహించి దొంగతనానికి సిద్ధపడే అవకాశం ఉంది. ఇంటి బయట రాత్రి సమయాల్లో లైటు వెలిగేలా చూసుకోవాలి. ముఖ్యంగా ఇంటి కి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా భద్రత పెరగడంతో పాటు నేరాలు జరగకుండా అరికట్టవచ్చు.

ముందస్తు చర్యలు పాటించాలి



కొంతమంది యువకులు వ్యసనాలకు బానిస లై సులువుగా కష్టపడకుండా జల్సాలు చేసుకునే క్రమంలో ఇళ్లలో చోరీలు, నడిచి వెళ్తున్న మహిళలు, వృద్ధుల మెడలోని బంగారు ఆభరణాలు తస్కరించి చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నారు. సీసీ కెమెరాలు, పోలీస్‌శాఖలో వచ్చిన అత్యాధునిక సాంకేతికత ద్వారా కేసులను త్వరితగతిన చేధించగలుగుతున్నాం. ప్రజలు ముందస్తు జాగ్రత్త చర్యలు పాటిస్తే నేరాలను అదుపు చేయ వచ్చు.

వి.కృష్ణ, క్రైం సీఐ, కాకినాడ

ఆర్మీ నియామక ర్యాలీ, జాతీయ హాకీ టోర్నమెంట్‌కు
పటిష్ట ఏర్పాట్లు : జేసీ



కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో ఏర్పాట్లపై సూచనలిస్తున్న జేసీ రాహుల్ మీనా

కార్పొరేషన్ (కాకినాడ), జూలై 28 (ఆంధ్రజ్యోతి): కాకినాడ క్రీడా మైదానం వేదికగా ఆగస్టు 3 నుంచి 20 వరకు ఆర్మీ నియామక ర్యాలీ, 1 నుంచి 12వ తేదీ వరకు జాతీయ జూనియర్ మహిళల హాకీ చాంపియన్ షిప్ పోటీల ఏర్పాట్లను సోమవారం కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పరిశీలించారు. రెవెన్యూ, ఆర్మీ, కాకినాడ నగరపాలక సంస్థ, క్రీడా అభివృద్ధి హాకీ ఆంధ్రప్రదేశ్ అధికారులతో ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ కాకినాడ జిల్లా అధికార యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఈ రెండు కార్యక్రమాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేయాలన్నారు. తాగునీరు, మరుగుదొడ్ల పారిశుధ్యం, క్రీడాకారులు వసతి, భోజనం ఇతర సదుపాయాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలన్నారు. ఈ నెల 30 నాటికి ఏర్పాట్లు పూర్తి చేసేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జేసీ వెంట డీఆర్వో వెంకటరావు, ఆర్డీవో ఎస్.మల్లిబాబు, కాకినాడ నగరపాలక సంస్థ ఎస్ఈ వెంకటరావు, ఎంహెచ్‌వో డాక్టర్ పృథ్వీచరణ్, డీఎస్‌డీవో బి.శ్రీనివాసకుమార్, సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ సీహెచ్.బాబూరావు, ఆర్మీ అధికారులు, హాకీ ఆంధ్ర ప్రతినిధులు పాల్గొన్నారు.

భక్తులకు వసతిగదుల్లో అసౌకర్యం కలగకుండా చూడాలి

అన్నవరం దేవస్థానం చైర్మన్ రోహిత్



సత్రం గదులను ఇంజనీరింగ్ అధికారులతో పరిశీలిస్తున్న చైర్మన్

అన్నవరం, జూలై 28 (ఆంధ్రజ్యోతి): సత్యదేవుడి సన్నిధికి విచ్చేసే భక్తులకు వసతిగదుల్లో అసౌకర్యం కలగకుండా చూడాలని చైర్మన్ రోహిత్ ఆదేశించారు. సోమవారం కాకినాడ జిల్లా అన్నవరం దేవస్థానం ఇంజనీరింగ్, సీఆర్వో విభాగ అధికారులతో కలసి మరమ్మతులు చేపడుతున్న న్యూ, పాత సెంటినరీ కాటేజీలను పరిశీలించారు. సుమారు 40 గదుల వరకు మర మ్మతులతో ఉండడండంతో శ్రావణ మాసం, పెళ్లిళ్ల సీజన్ సందర్భంగా త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ప్రతి కాటేజీ నందు పరిశుభ్రత పాటించి మంచాలపై కొత్త పరుపులు, దిండ్లు, దుప్పట్లు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రామకృష్ణ, సీఆర్వో సూపరెంటెండెంట్ నరేష్, పెన్నాడ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ముగిసిన దత్తహోమం

లోక కల్యాణార్థం ఈనెల 25 నుంచి అన్నవరం కొండదిగువన కిర్లంపూడి సత్రంలో జరుగుతున్న 8వ కోటి దత్తహోమం శనివారం పూర్ణాహుతితో ముగిసింది. పలువురు రిటైర్డ్ ఉద్యోగులు అవధూత దత్తపీఠాధిపతి ఆశీసుస్సులతో విశ్వశాంతి కోసం పలు వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. వేదమంత్రాల నడుమ హోమ పూర్ణాహుతి గావించారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు పాల్గొన్నారు.

రూ.లక్ష విరాళం

అన్నవరం దేవస్థానంలో నిర్వహిస్తున్న సత్యదేవ నిత్యాన్నదాన పథకానికి సోమవారం తాడేపల్లిగూడెంకు చెందిన మాడేపల్లి నాగరాజు, కృష్ణవేణి దంపతులు రూ.1,01,116లు విరాళంగా సమర్పించారు. ఈ మొత్తాన్ని పీఆర్వో కృష్ణారావుకు అందజేయగా ఆయన అభినందించి స్వామివారి ప్రసాదం, ప్రత్యేక దర్శన సౌకర్యం కల్పించారు.



పీఆర్వోకు విరాళం అందజేస్తున్న దాత



లోవ దేవస్థానంలో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కిస్తున్న సిబ్బంది

'లోవ' ఆదాయం రూ.67.57 లక్షలు

తునిరూరల్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రం తలుపులమ్మ లోవ దేవస్థానంలో హుండీల ఆదాయం గణనీయంగా పెరిగింది. ఆషాఢ మాసోత్సవాల్లో భక్తులు అమ్మవారికి సమర్పించిన కానుకలను సోమవారం లెక్కించారు. ఆలయ ఉన్నతాధికారుల సమక్షంలో చేపట్టిన లెక్కింపులో 33 రోజులకు రూ.67,57,459 ఆదాయం సమకూరినట్లు ఈవో విశ్వనాధరాజు తెలిపారు. గతేడాది కంటే ఈసారి రూ.26.62 లక్షలు అధికంగా సమకూరిందన్నారు. భక్తుల అవసరాలకనుగుణంగా ఆలయంలో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు.

లారీ ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు



వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తున్న స్థానికులు

నల్లజర్ల, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా వస్తున్న లారీ ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలైన ఘటన తూర్పు గోదావరి జిల్లా నల్లజర్ల శివారు ఏకేఆర్‌జీ కళాశాల సమీపంలో సోమవారం మధ్యాహ్నం జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడుకు చెందిన సింగలూరి శ్రీని వాస్ ద్విచక్రవాహనంపై నల్లజర్ల వస్తుండగా ఏకేఆర్‌జీ సమీపంలో ఉన్న మలుపు వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. కాలు విరిగి అపస్మారకస్థితికి చేరిన శ్రీనివాస్‌ను స్థానికులు సమీపంలో విమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం తాడేపల్లిగూడెం తరలించారు. ప్రమాదానికి కారణం అయిన లారీని పోలీస్‌స్టేషన్ తరలించామని, ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేస్తామని ఎస్ఐ సత్యనారాయణ పేర్కొన్నారు.

దుస్తుల దుకాణంలో చోరీ

రావులపాలెం, జూలై 28 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో జాతీయ రహదారి చెంతనే ఉన్న మారుతీ రెడిమేడ్ దుస్తుల దుకాణంలో చోరీ జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. వెదిరేశ్వరం శివారు రాళ్లగంటికి చెందిన పబ్బిసెటి సుబ్బారావు స్థానిక జాతీయ రహదారి చెంతనే దుస్తుల రెడిమేడ్ షాపు నిర్వహిస్తున్నాడు. రోజూ ఉదయం వచ్చి రాత్రి వరకూ వ్యాపారం సాగించి తిరిగి ఇంటికి వెళ్లిపోతుంటాడు. ఇదే క్రమంలో ఈనెల 26న రాత్రి వ్యాపారం ముగించి షాపునకు తాళం వేసి ఇంటికి వెళ్లిపోయాడు. 27న వచ్చిచూసే సరికి దుకాణం వెనుక తలుపులు తెరిచి ఉండడంతో లోపలికి వెళ్లి చూశాడు. కౌంటర్లో ఉండవల్సిన రూ.40వేల నగదు, 18 గ్రాముల బంగారు గొలుసు చోరీ అయినట్టు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ శేఖర్‌బాబు సోమవారం తెలిపారు.

మోతుగూడెంలో పోలీసుల తనిఖీలు

మోతుగూడెం, జూలై 28 (ఆంధ్రజ్యోతి): అల్లూరి జిల్లా మోతుగూడెంలో సోమవారం నుంచి ఆగస్టు 3 వరకు చేపట్టే మావోయిస్టుల అమరవీరు సంస్మరణ సభలు నేపథ్యంలో మోతుగూడెం ఎస్ఐ ఎస్‌కే సాదిక్, పోలీస్ బృందం, సీఆర్పీఎఫ్ ఏ పార్టీ టు సిబ్బంది మోతుగూడెం పోలీస్ స్టేషన్ చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహించారు. మోతుగూడెం, రాజమహేంద్రవరం, భద్రాచలం, విశాఖపట్నం రహదారులను ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రధాన కల్వర్టులు, రహదారులను బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించారు. పోలీస్ చెక్ పోస్ వద్ద అనుమానితులను ప్రశ్నించారు. ట్రైనింగ్ ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు. మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో సోమవారం నుంచి విశాఖ నుంచి మోతుగూడెం మీదుగా భద్రాచలం వెళ్లే నైట్ సర్వీసులు రద్దు చేసినట్టు అధికారులు తెలిపారు. ఉదయం బస్సు సర్వీసులు యథావిధిగా తిరుగుతాయని వారు చెప్పారు.



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

పంచాయతీరాజ్‌లో పది వేల మందికి పదోన్నతులు

ఉప ముఖ్యమంత్రి ఓఎస్‌డీ వెంకటకృష్ణ

సామర్లకోటలో శిక్షణ తరగతులు



ప్రసంగిస్తున్న ఓఎస్‌డీ వెంకటకృష్ణ

సామర్లకోట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం వచ్చాక పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పదివేల మందికి పైబడి పదోన్నతులు వచ్చాయని ఉప ముఖ్యమంత్రి ఓఎస్‌డీ వెంకటకృష్ణ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా సామర్లకోట విస్తరణ శిక్షణా కేంద్రంలో శ్రీకాకుళం నుంచి పశ్చిమ గోదావరి జిల్లాలకు చెంది ఇటీవల ఎంపీడీవోలుగా పదోన్నతులు పొందిన 46మంది నూతన ఎంపీడీవోలకు నెల రోజుల శిక్షణ తరగతులను ఓఎస్‌డీ వెంకటకృష్ణ ప్రారంభించారు. ప్రిన్సిపాల్ కెవెన్వీ. ప్రసాదరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తరగతుల్లో ఓఎస్‌డీ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వ్యవస్థను మరింత ప్రజాహితం చేసేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అంకితభావంతో పనిచేస్తున్నారన్నారు. ప్రజలకు సేవలు మెరుగుపర్చడంతో పాటు ఉద్యోగులందరికీ సకాలంలో పదోన్నతులు వచ్చేలా కృషిచేస్తున్నారన్నారు. ఎంపీడీవోలుగా పదోన్నతులు పొందిన వారు సమన్వయ, పరిపాలన నైపుణ్యాలు మెరు గుపరుచుకోవాలన్నారు. మండలంలోని అన్ని శాఖల ఉద్యోగులను సమన్వయం చేసుకుంటూ మంచి నాయకులుగా పని చేయాలన్నారు. ప్రజల ఆకాంక్షలు మారుతున్నట్లే అధికారులు వాటిక నుగుణంగా పనిచేయాలన్నారు. నెలరోజుల శిక్షణ తర్వాత ఎంపీడీవోల పరిపాలన తీరులో మార్పులు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శిక్షణా కేంద్రాన్ని పరిశీలించి ప్రిన్సిపాల్, తదితర ఫ్యాకల్టీలకు సూచనలు చేశారు. ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, తూర్పు గోదావరి జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన 43మంది ఎంపీడీవోలు తొలి బ్యాచ్‌గా శిక్షణ పొందుతున్నట్టు ప్రిన్సిపాల్ వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ రమణ, డీడీవోలు శ్రీనివాసరావు, నాతి బుజ్జి, ప్రత్తిపాడు ఏపీడీ మోకా భానుప్రకాష్, ఎంపీడీవోలు ఎస్ఎస్. శర్మ, సుశీల, డి.శ్రీలలిత పాల్గొన్నారు.

మాధవపట్నం జడ్పీ ఉన్నత పాఠశాల టీచర్‌కు పీహెచ్‌డీ

సామర్లకోట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా సామర్లకోట మండలం మాధవపట్నం జడ్పీ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయురాలు కె.రాధాకృష్ణవేణి అప్లయిడ్ సైకాలజీలో పీహెచ్‌డీ పట్టా అందుకుంది. ఈ సందర్భంగా ఎంఈవోలు శివరామకృష్ణయ్య, పట్టపగలు పుల్లయ్య ఆధ్వర్యంలో సోమవారం పాఠశాల ఆవరణలో అభినందన సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కాకినాడ డీవైఈవో నాయుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాధాకృష్ణవేణి కృషి, పట్టుదలతోనే పీహెచ్‌డీ సాధించిందన్నారు. ఆమెను హెచ్‌ఎం టి.మురళీకృష్ణ, సహచర ఉపాధ్యాయులు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.



పీహెచ్‌డీ గ్రహీత రాధాకృష్ణవేణిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

'తల్లికి వందనం' డబ్బులు అడిగినందుకు
భర్తపై భార్య కత్తిపీటతో దాడి



దుర్గాప్రసాద్ నుంచి వివరాలు సేకరిస్తున్న ఎస్ఐ

అమలాపురం టౌన్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): తల్లికి వందనం డబ్బులు ఏం చేశావని అడిగినందుకు భర్తపై భార్య కత్తిపీటతో దాడి చేసిన సంఘటన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణ పరిధిలోని సావరం రోడ్డులో సోమవారం జరిగింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను పట్టణ ఎస్ఐ కిశోర్‌బాబు విలేకర్లకు వివరించారు. సావరంలో నివాసం ఉంటున్న పెనుమాల దుర్గాప్రసాద్‌కు భార్య దుర్గ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల తల్లుల ఖతాల్లో తల్లికి వందనం డబ్బులు జమ చేసింది. అయితే ఆ సొమ్ములు ఏం చేశావని భర్త దుర్గాప్రసాద్ భార్య దుర్గను ప్రశ్నించాడు. దాంతో మాటామాటా పెరిగి దుర్గాప్రసాద్‌పై భార్య దుర్గ కత్తిపీటతో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానిక ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. భర్త దుర్గాప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు భార్య దుర్గపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ కిశోర్‌బాబు తెలిపారు.

'ఉప్పాడ శాశ్వత రక్షణకు డిప్యూటీ సీఎం చర్యలు'

కొత్తపల్లి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): తరచూ సముద్ర కోతకు గురవుతున్న కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం ఉప్పాడకు శాశ్వతంగా రక్షణ కల్పించేందుకు డిప్యూటీ సీఎం పవన్ చర్యలు చేపట్టారని జనసేన పిఠాపురం ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు చెప్పారు. కాకినాడ జిల్లా కొత్తపల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల హామీలో భాగంగా ఉప్పాడ కోత నివారణకు డిప్యూటీ సీఎం ఇప్పటికే కేంద్రంతో చర్చించి రూ.323 కోట్ల గ్రాంటు మంజూరు చేయించారని తెలిపారు. యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడతామన్నారు. ఇటీవల మాయాపట్నంలో సముద్ర కెరటాలు మత్స్యకారుల గృహాల్లోకి ప్రవేశించాయనే సమాచారం పవన్ దృష్టికి వెళ్లిందన్నారు. వారికి సహాయం అందిస్తామని తెలిపారు.

మా గోడు వినండి మహాప్రభో!

కాకినాడ కలెక్టరేట్‌లో దివ్యాంగుల వినతి

కలెక్టరేట్ (కాకినాడ), జూలై 28 (ఆంధ్రజ్యోతి): 'నా చేతులు, కాళ్లు చచ్చుబడి మంచానికే పరిమితమైనప్పటికీ కేవలం రూ.6వేలు పింఛను మాత్రమే ఇస్తున్నారు. సదరం సర్టిఫికెట్ రీ వెరిఫికేషన్ చేసి రూ.15వేలు పింఛను ఇవ్వాలి' అని కాకినాడ జిల్లా పిఠాపురం మండలం గోకవాడకు చెందిన అమ్మల గంటి సత్య సోమవారం కలెక్టర్ షాన్ మోహన్‌కు వినతిపత్రం ఇచ్చింది. తన కూతురు సత్య బధిరురాలు అని తెలిపింది. సదరం సర్టిఫికెట్ రీ వెరిఫికేషన్ చేయిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. మరికొందరు దివ్యాంగులు సమస్యలు తెలిపేందుకు కాకినాడ కలెక్టరేట్‌కు వచ్చి వినతులిచ్చారు.







జాతీయ స్థాయి ప్రదర్శనకు తొండవరం విద్యార్థి ప్రాజెక్టు

అంబాజీపేట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): నేషనల్ ఎడ్యూకేషన్ డే ఎస్ఈపీ 2025 సందర్భంగా న్యూఢిల్లీ ప్రగతి మైదానంలో ఈనెల 28 నుంచి 31 వరకూ జరగనున్న జాతీయ స్థాయి ప్రదర్శనకు కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం తొండవరం విద్యార్థి శ్రీరామ్ తేజ తయారు చేసిన ప్రాజెక్టును ప్రదర్శించున్నారు. మినిస్ట్రీస్ ఆఫ్ ఎడ్యూకేషన్ ఇన్నోవేటివ్ సెల్, ఏఐసీటీఏ ద్వారా జాతీయ స్థాయికి ఏపీ తరుపున ఎంపికైన ఏకైక ప్రాజెక్టు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ పొందిన కార్ళనయాక్సెడ్ పిల్లర్‌ను ఉపాధ్యాయుడు గణేష్ నరసింహరావు ఆధ్వర్యంలో శ్రీరామ్‌తేజ తయారు చేశాడు. ఈ ప్రాజెక్టును మంగళవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీ పాల్గొనే కార్యక్రమంలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, ఉపాధ్యాయుడిని పాఠశాల హెచ్‌ఎం కేశవాచార్యులు, ఉపాధ్యాయులు అభినందించారు.



ఎంపికైన ప్రాజెక్టుతో విద్యార్థి శ్రీరామ్‌తేజ

పదో తరగతి విద్యార్థినికి గర్భం

కోనసీమ జిల్లాలోని ఓ ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్ నిర్వాకం

రాయవరం, జూలై 28 (ఆంధ్రజ్యోతి): పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిని కరస్పాండెంట్ లోబర్చుకుని గర్భవతిని చేసిన సంఘటన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలంలోని ఓ గ్రామంలో వెలుగుచూసింది. బాలిక ఒక ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదువుతుంది. విద్యార్థినికి సుమారు 4 నెలలుగా నెలసరి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వైద్యం చేయించేందుకు ఆసుపత్రికి తీసుకు వెళ్లగా వైద్యులు బాలిక గర్భవతి అని తెలిపారు. దీంతో తల్లిదండ్రులు కుమార్తెను గట్టిగా నిలదీయడంతో జరిగిన విషయాన్ని బాలిక వివరించినట్టు కుటుంబ సభ్యుల్లో ఒకరు తెలిపారు. సంఘటనపై బాలిక తల్లిదండ్రులు రాయవరం పోలీసులను ఆశ్రయించారు. అయితే ప్రైవేటు పాఠశాలకు 7వ తరగతి వరకు మాత్రమే అనుమతులు ఉండగా వేరే పాఠశాలలో అడ్మిషన్ చూపించి విద్యార్థులకు టెన్త్ క్లాస్ తరగతులు చెబుతూ కరస్పాండెంట్ ఈ నిర్వాకానికి పాల్పడినట్టు సమాచారం. ఈ సంఘటనపై పోలీసులు విచారణ చేపుతున్నారు. కేసు కూడా నమోదు చేస్తారని సమాచారం.

గుడ్డుపై వింత ఆకారం



కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం వన్నెపూడిలో కోడిగుడ్డు పై భాగం వింత ఆకారంలో కనిపించింది. ఇది తల్లి కడుపులో పిండం మాదిరిగా ఉండ టం ఆసక్తిగా మారింది. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న సలాది ఆదిలక్ష్మి ఇంటిలో ఉన్న కోడి సోమ వారం ఈ వింత ఆకారంలో ఉన్న గుడ్డును పెట్టింది. పై భాగం పిండం మాదిరిగా ఉండడంతో గ్రామస్థులు ఆసక్తిగా తిలకిస్తున్నారు.

– గొల్లప్రోలు రూరల్ (ఆంధ్రజ్యోతి)

వెంటాడి.. వేటాడి!



తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం బ్యారేజీ వద్ద ఆహారం కోసం ఓ కొంగ ఎంతో ప్రయత్నించింది. ఈలోపే ఓ జరచరం కొంగనే వేటాడుదామనుకున్నా తప్పించుకుంది. తర్వాత కొంగ చేపను పట్టుకుని ఆరగించింది.

– స్టాఫ్ ఫొటోగ్రాఫర్, రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి

50 ఏళ్లు నిలిచేలా అభివృద్ధి పనులు



రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వాసు

ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం సిటీ, జూలై 28(ఆంధ్రజ్యోతి): తాత్కాలిక ఉపశమనం కోసం కాకుండా మరో 50 ఏళ్ల పాటు ఉండేలా అభివృద్ధి పనులు చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. సోమవారం రాజమహేంద్రవరంలో చేపట్టిన శీలం నూకరాజు కళ్యాణ మండపం రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారీ వాహనాలు తిరగడం వల్ల ఎన్నిసార్లు వేసినా కల్వర్టు, రోడ్డు కుంగిపోతున్నాయన్నారు. ముగ్గపేట నుంచి గోరక్షణపేట, గేదల నూకరాజు లేఅవుట్, షెల్టాన్ వరకు పక్కాగా నిర్మాణ అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పారు. గోరక్షణపేట పైప్ లైన్ పనులు పక్కాగా చేపట్టామని, పైప్‌లైన్లు సర్దుకున్నాక వాటి పరిశీలన అనంతరం పైన రోడ్డుపనులు చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్‌కుమార్, వర్రే శ్రీనివాసరావు, మజ్జి రాంబాబు, కిలపర్తి శ్రీను, ఉప్పులూరి విశ్వనాథ్, కోకనట్ వాసు, చెల్లుబోయిన సూర్యనారాయణమూర్తి, కప్పల వెలుగుకుమారి, శ్రీలత, దాస్యం ప్రసాద్ పాల్గొన్నారు.

పుష్కర ఆయకట్టుకు పుష్కలంగా సాగునీరు

ఈఈ రాజేశ్వరరావు

రంగంపేట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పుష్కర ఆయకట్టు పరిధిలోని ప్రతి ఎకరానికి ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరు అందిస్తామని పుష్కర ఎత్తిపోతల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేశ్వరరావు హామీ ఇచ్చారు. సోమవారం రంగంపేట సమీపంలోని బొర్రంపాలెం పుష్కర మినీ ఎత్తిపోతల పథకం మోటార్‌ను ఆయన మండల సాగునీటి సాధన కమిటీ సభ్యులు పుట్టా సోమన్నచౌదరి, మోదుకూరి గోపాలకృష్ణతో ప్రారంభింపజేశారు. అనంతరం ఈఈ మాట్లాడుతూ గతవారం ఎర్రంపాలెం ఎత్తిపోతల నుండి తోడకం ప్రారంభమైందని, ఇప్పుడు బొర్రంపాలెం కూడా ప్రారంభంతో ఇక నీటి ఎద్దడి ఉండదన్నారు. వారం రోజుల్లో రెండో మోటరు కూడా ప్రారంభిస్తామని చెప్పారు. అనంతరం ఈఈ రాజేశ్వరరావు, డీఈ నాగేంద్ర ప్రసాద్‌లను సత్కరించారు. కార్యక్రమంలో నీటి సంఘం సభ్యుడు మోదుకూరి సత్యనారాయణ కోరారు. కార్యక్రమంలో పుష్కర ఏఈ ప్రమీల, విద్యుత్ ఏఈ శాంతి, నీటి సంఘం సభ్యుడు మోదుకూరి సత్యనారాయణ, మద్దిపాటి వీర్రాజు,శ్రీరాములు, సత్తిబాబు, రాంబాబు పాల్గొన్నారు.

ప్రజల దృష్టిని మరల్చడానికే మిథున్‌రెడ్డి అరెస్ట్

మాజీ మంత్రి చెల్లుబోయిన

రాజమహేంద్రవరం సిటీ, జూలై 28(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే ఏ మాత్రం సంబంధంలేని ఎంపీ మిథున్‌రెడ్డిని అరెస్టు చేసి జైలుకి పంపించారని వైసీపీ మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణుగోపాలకృష్ణ అన్నారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబుకు క్వాంటం వ్యాలీ తప్ప ప్రజా సమస్యలపై దృష్టిలేదన్నారు. లిక్కర్ పాలసీలో జగన్ కొత్తగా ఏ బ్రాండ్‌కి పర్మిషన్ ఇవ్వలేదన్నారు. జగన్‌ను ఉరి తీయాలని గోరంట్ల అనడానికి ఆయనేమైనా న్యాయమూర్తా అని ప్రశ్నించారు. ప్రభుత్వం మారిన వెంటనే ఇసుక కొండలను దోచుకున్నది, ప్రస్తుతం డ్రెడ్జర్లు పెట్టి ఇసుకను దోచేస్తున్నది మీరు కాదా అని ప్రశ్నించారు. లిక్కర్ స్కాంలో సంబంధంలేని మిథున్ రెడ్డిని అరెస్టు చేసి జైలుకు పంపారని, ఆయన తల్లి ఆవేదన చంద్రబాబును దహిస్తుందన్నారు. రాష్ట్రంలోనే అనేక సమస్యలున్నాయని, వాటిని వదిలేసి ఏఐ, క్వాంటం, అమరావతి అంటూ సీఎం తిరుగుతున్నారని విమర్శించారు.

మాజీ మంత్రి మాటలు అర్థరహితం

రాష్ట్ర శెట్టిబలిజ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు

రాజమహేంద్రవరం సిటీ, జూలై 28(ఆంధ్రజ్యోతి): లిక్కర్ స్కాంతో మిథున్ రెడ్డికి సంబంధం లేదని మాజీ మంత్రి చెల్లుబోయిన అనడం పూర్తిగా అర్థరహితమని రాష్ట్ర శెట్టిబలిజ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు అన్నారు. సోమవారం రాజమహేంద్రవరంలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.డొల్ల కంపెనీలలోకి మద్యం ముడుపులను రూటింగ్ చేశాడన్న దానికి ఆధారాలు ఉన్నాయి కాబట్టే సిట్ ఆయన్ను అరెస్టు చేసిందన్నారు. రాష్ట్రంలో బెల్టుషాపుల సంస్కృతిని తీసుకువచ్చింది, పర్మిట్ రూమ్‌ల సంస్కృతిని పెంచి పోషించి శాంతి భద్రతలను తుంగలో తొక్కింది జగన్ ప్రభుత్వమేనని అన్నారు. ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలేసి దోచుకున్నాడు కాబట్టే ఎన్నికల్లో 11 సీట్లుకు ప్రజలు మాజీ ముఖ్యమంత్రిని పరిమితం చేశారని సత్తిబాబు పేర్కొన్నారు.

స్వాతంత్ర్య స్ఫూర్తిని స్మరించుకోవాలి



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న వీసీ ప్రసన్నశ్రీ

నన్నయ వీసీ ప్రసన్నశ్రీ

దివాన్‌చెరువు, జూలై 28(ఆంధ్రజ్యోతి): భారత స్వాతంత్ర్య స్ఫూర్తిని స్మరించుకోవాలనే ఉద్దేశ్యంతో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా యూనివర్శిటీలో సోమవారం పురుషుల క్రికెట్ పోటీలను ఆమె బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి బౌలింగ్ చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వర్శిటీ విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని, వర్శిటీ ప్రాంగణంలోని కళాశాలల నుంచి 12 టీమ్‌లు రావడం విశేషమన్నారు. పోటీ నిర్వాహకులుగా వి.సాల్మన్‌దేవానంద్, వీవీఎంయూ ఫణీంద్ర, పీడీలు ఎంవీఎస్ఎస్ మూర్తి, కె.బాలసత్యనారాయణ, సీహెచ్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

కోరుకొండ, జూలై 28(ఆంధ్రజ్యోతి): కోరుకొండలో ఆదివారం సాయంత్రం గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో నష్టపోయిన రెండుకుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. ఈ మేరకు ఆయన సంఘటనా స్థలానికి చేరుకుని ఘటనపై బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మిడివరపు నరసింహమూర్తి తనకున్న కొద్దిపాటి పొలం అమ్ముకుని జీవనోపాధి కోసం టెంట్‌హౌస్,చిన్న హోటల్ నడుపుకుంటున్నారు. పేలుడులో మంటలు వ్యాపించి నరసింహమూర్తి టెంట్ హౌస్‌కు సంబంధించిన సామగ్రి పూర్తిగా కాలిబూడిదయింది. నరసింహమూర్తితోపాటు బట్టలు కుట్టుకుని జీవనోపాధి సాగిస్తున్న మరో కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని బలరామకృష్ణ పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కర్రి లక్ష్మీసరోజ, తాటికొండ శ్రీను, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు బంగారు వరలక్ష్మి రూపులు అందజేత



విజేతలతో కంబాల శ్రీనివాసరావు

గోకవరం, జూలై 28(ఆంధ్రజ్యోతి): మహిళల్లో హైందవ చైతన్యం తీసుకురావడమే తన ధ్యేయమని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక సూర్య కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన బంగారు వరలక్ష్మీ కానుక-3 లక్కీ డ్రా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన 150 మందికి అర గ్రాము వరలక్ష్మి రూపులను అందజేశారు.అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ జగ్గంపేట, రాజానగరం, రంప చోడవరం నియోజకవర్గాల్లో సుమారు 1200 మహిళలకు రూ.70 లక్షల విలువైన రూపులను అందించడం లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. లక్కీ డ్రాలో గెలుపొందని మహిళలకు కనకదుర్గమ్మ పసుపు, కుంకుమ, రవికెలను అందించారు. కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

యువకుడిపై దాడి

బిక్కవోలు, జూలై 28(ఆంధ్రజ్యోతి): బిక్కవోలు ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో ఆదివారం జంజూరి విశ్వతేజపై దాడి చేసిన సంఘటనపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ వి.రవిచంద్రకుమార్ సోమవారం తెలిపారు. బిక్కవోలుకు చెందిన విశ్వతేజ రాజమహేంద్రవరంలోని ఒక కార్ షెడ్‌లో ఎలక్ట్రికల్ వర్క్ చేస్తున్నాడు. అతడి ఇన్‌స్టాగ్రామ్‌లో ఎవరో తెలియని అమ్మాయి ఫొటో పెట్టుకున్నాడు, దీంతో బిక్కవోలుకు చెందిన కొండా సాయి నా లవర్ ఫొటో ఎందుకు పెట్టుకున్నాంటూ బెదిరించి ఆదివారం బిక్కవోలు ఉన్నత పాఠశాల గ్రౌండ్‌కు రమ్మన్నాడు. దీంతో విశ్వతేజ స్నేహితులతో కలిసి వెళ్లగా సాయి అతడి అనుచరులు విశ్వతేజను, అడ్డు వచ్చిన స్నేహితులను దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. స్నేహితులు తప్పించుకుని విశ్వతేజ తల్లిదండ్రులకు తెలపడంతో వెంటనే అతడిని అనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారని, ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారంతో కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ వివరించారు.

జోరుగా వరి నాట్లు



కోరుకొండ వరి నాట్లు, దమ్ములు చేస్తున్న దృశ్యం



మెట్టలో జోరందుకున్న ఖరీఫ్ పనులు

ఇటీవల వర్షాలతో ముమ్మరం

కోరుకొండ, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన ముసురు వర్షాలకు కోరుకొండ మండలంలో మెట్ట గ్రామాలైన రాజవరం, కణుపూరు, నర్సాపురం, గాదరాడ, జంబుపట్నం, పశ్చిమగోనగూడెం, కోరుకొండ, బూరుగుపూడి, దోసకాయలపల్లిలో రైతులు ఖరీఫ్ వరినాట్లకు శ్రీకారం చుట్టారు. జూలైలో మూడు వారాల పాటు వర్షాలు పడకపోవడంతో రైతులు సకాలంలో వరినాట్లు వేసుకోలేకపోయారు. పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా వస్తున్న సాగునీటికి ముసురు వర్షాలు తోడవంతో మెట్ట ప్రాంతంలో రైతులు ముమ్మరంగా దమ్ములు చేస్తున్నారు. వరినాట్లు వేస్తున్నారు. మండలంలోని లోతట్టు గ్రామాలైన మునగాల, బుచ్చింపేట, గుమ్ములూరు, శ్రీరంగపట్నం, కోటి, రాఘవపురం, కోటికేశవరం, బొల్లేద్దుపాలెం గ్రామాల్లో ఇప్పటికే 50శాతం పైగా వరినాట్లు వేశారు. మండలం మొత్తం మీద సుమారు 18వేల ఎకరాల్లో వరినాట్లు వేయాల్సి ఉంది.

స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరగాలి



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ

- పీ 4, రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ శకటాలు ప్రత్యేకంగా ఉండాలి
- జిల్లా అధికారులతో సమన్వయ సమావేశంలో జేసీ చిన్నరాముడు

రాజమహేంద్రవరం అర్బన్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఆగస్టు 15వ తేదీన 78వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు అన్నారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని, మొత్తం 15 శకటాలను ఏర్పాటు చేయాలని వీటిలో పీ-4, రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ శకటాలు ప్రత్యేకంగా ఉండాలని పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో జేసీ మాట్లాడారు. స్వాతంత్ర్య వేడుకలు ఎప్పటిలానే రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల గ్రౌండులో నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాన వేదిక, సీటింగ్, అతిథులకు ఆహ్వానం, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులకు ఆహ్వానం వంటి అంశాలకు ఆర్డీవో బాధ్యత వహించాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తాత్కాలిక టాయిలెట్లు, పారిశుధ్య ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించాలన్నారు. జాతీయ పతాకావిష్కరణ, గౌరవ వందనం, బందోబస్తు ఏర్పాట్లను జిల్లా పోలీసు యంత్రాంగం చూసుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య వేడుకలు జరిగే ప్రాంగణంలో ఇంటర్నెట్ ఏర్పాట్లు చేయాలని, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అవార్డుల కోసం శాఖల అధిపతులు ఈనెల 31వ తేదీలోపు పేర్లను ప్రతిపాదించాలని తెలిపారు. సమావేశంలో డీఆర్వో టి.సీతారామమూర్తి, ఆర్డీవో కృష్ణ నాయక్, డీఆర్‌డీఏ పీడీ ఎన్‌వీవీఎస్ మూర్తి, డ్వామా పీడీ నాగమల్లేశ్వరరావు, ట్రాన్స్‌కో ఎస్ఈ తిలక్‌కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి మార్టిన్ లూథర్ కింగ్, డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డీపీఆర్వో లక్ష్మీనారాయణ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి శశాంక, ఐసీడీఎస్ పీడీ శ్రీలక్ష్మి, ఆర్అండ్‌బీ ఈఈ ఎస్‌వీపీ రెడ్డి, మత్స్యశాఖ అధికారి నిర్మలకుమారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుంటే చర్యలు : జేసీ



ఎస్టీ బాలుర హాస్టల్‌ను పరిశీలిస్తున్న జేసీ చిన్నరాముడు

గోకవరం, జూలై28(ఆంధ్రజ్యోతి): వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, లేకుంటే చర్యలు తప్పవని జేసీ ఎస్.చిన్నరాముడు హెచ్చరించారు. స్థానిక తహశీల్దారు కార్యాలయ సమీపంలోని ఎస్టీ బాలుర వసతి గృహాన్ని సోమవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా భోజనం నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల కోసం సిద్ధం చేసిన వైట్ రైస్‌ను చూసి అసహనం వ్యక్తం చేశారు. అన్నం తడిగా, మెత్తగా ఉండడం, రైస్‌కు సరిపడా కూర లేకపోవడంతో వార్డెన్‌ను మందలించారు. ప్రభుత్వం నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ చేస్తుంటే విద్యార్థులకు నాణ్యత లేని భోజనం పెట్టడం తగదన్నారు. మరోసారి హాస్టల్ పరిశీలనకు ఆకస్మికంగా వస్తానని, అప్పుడు కూడా ఇదే పరిస్థితి ఉంటే చర్యలు తప్పవని వార్డెన్‌ను హెచ్చరించారు.

ఏఎంసీ ఉపాధ్యక్షుడిగా గోపాలకృష్ణ ప్రమాణ స్వీకారం



రిజిస్టర్‌లో సంతకం చేస్తున్న గోపాలకృష్ణ

కడియం, జూలై 28(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడిగా కడియపులంక గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, అంబికా నర్సరీ అధినేత బోడపాటి గోపాలకృష్ణ(గోపి) సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవరావు అభినందించారు. కార్యక్రమంలో దేవళ్ల రామ్మోహనరావు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

పాలమూరులో ఎక్సైజ్ దాడులు

ఒకరి అరెస్టు.. 22 బాటిళ్లు స్వాధీనం

అనపర్తి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పొలమూరులో సోమవారం ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. గ్రామంలో బెల్టు షాపు నిర్వహిస్తున్న చంద్రమళ్ల మల్లేశ్వరరావును అరెస్టు చేసి, అతడి నుంచి 22 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ సీఐ సుధ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

వృద్ధులను నిర్లక్ష్యం చేస్తే మూడు నెలల జైలు

డీఆర్వో సీతారామమూర్తి

రాజమహేంద్రవరం సిటీ, జూలై 28(ఆంధ్రజ్యోతి): వృద్ధులను నిర్లక్ష్యం చేస్తే మూడు నెలలు జైలు శిక్ష, రూ.5000 జరిమానా విధిస్తారని జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామమూర్తి అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తల్లిదండ్రుల సంరక్షణ విషయమై ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుపై పిల్లలు అప్పీల్ చేయలేరని స్పష్టం చేశారు. వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం-2007పై జిల్లా అధికారులకు అవగాహన కల్పించారు. వృద్ధులను నిర్లక్ష్యం చేయడం దురదృష్టకర పరిణామమని, ఇటువంటి చర్యలు మానవీయ విలువలకు వ్యతిరేకమన్నారు. చట్టంలోని సెక్షన్ 7(1)ప్రకారం డివిజన్ స్థాయిలో ట్రిబ్యునల్, జిల్లా స్థాయిలో అప్పిలేట్ ట్రిబ్యునల్ ఉండగా సెక్షన్-4 ప్రకారం తల్లిదండ్రులు లేదా వారి తరఫున ఇతరులు పోషణకు దరఖాస్తు చేయవచ్చని తెలిపారు. ట్రిబ్యునల్ సుమోటోగా కేసులు స్వీకరించవచ్చని తెలిపారు. సెక్షన్-24 ప్రకారం వృద్ధులను విడిచిపెట్టిన పిల్లలకు మూడు నెలలు జైలు శిక్ష, రూ.500 జరిమాన విధించవచ్చన్నారు. అనంతరం హిజ్రాల, వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకుడు ఏవీ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో 2007లో చట్టం రూపొందించగా 2011లో అమలులోకి వచ్చిందన్నారు. జిల్లాలో పలుగుర్తింపు పొందిన వృద్ధాశ్రమాలు ఉన్నాయని తెలిపారు. తాము స్వయం పోషించుకోలేని వృద్ధులు తమ పిల్లల నుంచి నెలకు రూ.10 వేలు వరకు పోషణ పొందవచ్చని చెప్పారు. సెక్షన్ 21(2) ప్రకారం వృద్ధుల ప్రాణ, ఆస్తి భద్రత పోలీసులదని తెలిపారు. వారిని రెండు నెలలకోకసారి సందర్శించి, వారి స్థితిగతులు తెలుసుకోవాల్సిన బాధ్యత పోలీసు యంత్రాంగంపై ఉందన్నారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సత్యసాయి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



గోకవరంలో నిరసన తెలుపుతున్న మహిళలు

గోకవరం, జూలై28(ఆంధ్రజ్యోతి): అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని సత్యసాయి తాగునీటి సరఫరా పథకం కార్మికులు సోమవారం గోకవరంలో నిరసనకు దిగారు. తారకరామ్ నగర్‌లో సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్ర, పలువురు మహిళలతో కలిసి కార్మికులు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. సుమారు 19 నెలలుగా జీతాలు చెల్లించకపోవడం, పీఎఫ్, ఈఎస్ఐలకు నగదు చెల్లించకపోవడం వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. దీంతో తామంతా సమ్మెబాట పట్టినప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. సూర్యచంద్ర మాట్లాడుతూ సత్యసాయి తాగునీటి సరఫరా పథకం ద్వారా 20 రోజులుగా తాగునీరు సరఫరా కాకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కార్మికుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సూర్యచంద్ర, కార్మికులు కలిసి పీజీఆర్ఎస్‌లో పాల్గొన్న జేసీ చిన్నరాముడుకు అందజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

గోకవరం, జూలై 28(ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స చేయించుకునేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సీఎం సహయ నిధి పేదల పాలిట ఓ వరమని టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో సోమవారం ఏర్పాటు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన విచ్చేసి 25 మందికి రూ.14,81,461 విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో ఇప్పటివరకు 350 చెక్కులను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో నాయకులు అడపా భరత్, మంగరాతి రాము, కన్నబాబు, గాజింగం సత్తిబాబు, పాలూరి బోస్, గల్లా రాము, బత్తుల సత్తిబాబు, పసుమర్తి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ఆరికరేవులలో తొలి అడుగు

బిక్కవోలు, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఆరికరేవుల, మెళ్లూరు గ్రామాల్లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లమిల్లి మనోజ్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి ఆరికరేవుల గ్రామంలో రూ.4.77 కోట్లు, మెళ్లూరు గ్రామంలో రూ. 3.67 కోట్లతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కరపత్రాలను పంపిణీ చేసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కొవ్వూరి వేణుగోపాలరెడ్డి, చింతా శ్రీనివాసరెడ్డి, రెడ్డి శ్రీను, ఇందల వీరబాబు, కొర్ల చక్రధరరావు, పెద్దిరెడ్డి బాబ్జి, చవ్వాకుల అచ్యుతరామయ్య, మహిపాల సోమినాయుడు పాల్గొన్నారు.

రీసర్వేను కోర్లేషన్‌లోనే కొనసాగించండి

రాజానగరం, జూలై 28(ఆంధ్రజ్యోతి): రీసర్వేను కోర్లేషన్ (పాత సర్వే) విధానంలో తహశీల్దారు లాగిన్‌లో పరిష్కారమయ్యేవిధంగా ఆదేశాలు జారీచేయాలని మండలంలోని నందరాడ, నరేంద్రపురం రైతులు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హయాంలో జగనన్న రీసర్వేలో సర్వే పూర్తి చేశారు. అయితే చాలామంది రైతుల భూమి వివరాలు ప్రస్తుత ఆన్లైన్‌లో కొత్తగా ఎల్పీఎం నెంబరు ఇచ్చి దానికి అనుసంధానంగా పాత సర్వే నెంబరు ఇచ్చారని, దాని వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాటిని పరిష్కరించాలని పేర్కొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ



బలభద్రపురంలో మాట్లాడుతున్న ఏడీఏ కృష్ణ

బిక్కవోలు, జూలై 28(ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయం ద్వారా రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించుకోవచ్చునని అనపర్తి వ్యవసాయ సహాయ సంచాలకుడు డీవీ కృష్ణ తెలిపారు. బలభద్రపురం ఆర్ఎస్‌కేలో అనపర్తి డివిజన్‌లో పనిచేస్తున్న వీఏఏ, వీహెచ్ఎలకు ప్రకృతి వ్యవసాయంపై మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ జిల్లా మేనేజర్ బొర్రా తాతారావు మాట్లాడుతూ మొదటి రోజు ప్రకృతి వ్యవసాయ మోడల్స్, 9 సహజ సూత్రాలు, ఏటీఎం, పెరటి తోటలు, ఏగ్రేడు మోడల్స్, పలు పంటల వ్యవసాయంపై శిక్షణ, రెండో రోజు ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల పొలాల సందర్శన, మూడో రోజు ఆరు నెలల కార్యాచరణ శిక్షణ ఇవ్వనున్నట్టు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శామ్యూల్‌జాన్, ఉద్యాన శాఖ అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారుల సంతృప్తే ముఖ్యం

పీజీఆర్ఎస్‌లో అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్



అర్జీదారులతో మాట్లాడుతున్న ఏసీ రామలింగేశ్వర్

రాజమహేంద్రవరం సిటీ, జూలై 28(ఆంధ్రజ్యోతి): ప్రతీ అర్జీదారుడు సంతృప్తి చెందేలా సేవలు వుండాలని రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ పీవీ రామలింగేశ్వర్ అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)లో ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. మొత్తం 19 అర్జీలు వచ్చాయని వాటిలో ఇంజనీరింగ్ విభాగానికి 10, రెవెన్యూకు ఒకటి, టౌన్ ప్లానింగ్‌కు రెండు, పబ్లిక్ హెల్త్‌కి 3, సచివాలయానికి మూడు అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అర్జీని పూర్తి నాణ్యతతో పరిష్కరించాలని, గడువులోగా సమస్యల పరిష్కారం కావాలని అధికారులకు సూచించారు.

మూలారెడ్డి తృతీయ వర్ధంతికి ఏర్పాట్లు

అనపర్తి, జూలై 28(ఆంధ్రజ్యోతి): టీడీపీ వ్యవస్థాపక సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా ఆగస్టు 1న పలు కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం రామవరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1న ప్రముఖ సాహితీవేత్త, కవి బేతవోలు రామబ్రహ్మం, విజ్ఞాన గని, మానసిక వైద్యులు డాక్టర్ కర్రి రామారెడ్డిలకు మూలారెడ్డి స్మారక అవార్డు అందజేయనున్నట్టు చెప్పారు. కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

రాజమహేంద్రవరం సిటీ, జూలై 28(ఆంధ్రజ్యోతి): స్థానిక జాస్తి బుల్లెమ్మాయి డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు మహిళ భద్రత, ట్రాఫిక్ రూల్స్ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ సీఐ అబ్దుల్ నబి, మహిళా పీఎస్ సీఐ మంగాదేవి, ఎస్ఐ, సైబర్ ల్యాబ్ బృందం సభ్యులు పాల్గొని కీలక సమయాల్లో ఎలా వ్యవహరించాలి, మోసాలను ఎలా గుర్తించాలి, స్వీయ భద్రతకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో వివరించారు. వాట్సాప్, ఇన్‌స్టా, ఫేస్‌బుక్, టెలిగ్రామ్, వంటి వాటిలో అపరిచితులతో చాటింగ్ చేయవద్దని, బాలికల రక్షణకోసం వెంటనే 112 టోల్‌ఫ్రీకి డయల్ చేయాలని చెప్పారు.

సినిమా గైడ్

(రాజమహేంద్రవరం)

శ్యామల	: హరిహర వీరమల్లు
సూర్యమినీ	: మహావతార్ నరసింహ
సూర్యప్యాలస్	: హరిహర వీరమల్లు
స్వామి	: హరిహర వీరమల్లు
శివజ్యోతి	: హరిహర వీరమల్లు
అనుశ్రీ(సాయికృష్ణ)	: హరిహర వీరమల్లు
రాజా	: హరిహర వీరమల్లు
ఊర్వశి	: హరిహర వీరమల్లు
రంభ	: ది ఫెంటాస్టిక్ ఫోర్
మేనక	: సూర్య S/O కృష్ణన్
అప్సర	: హరిహర వీరమల్లు
కుమారి	: ----
అశోక	: జూనియర్
వీఎస్ మహల్(నామవరం)	: హరిహర వీరమల్లు
మురళీకృష్ణ(ధవళేశ్వరం)	: హరిహర వీరమల్లు
వెంకటసూర్య(కడియం)	: హరిహర వీరమల్లు
సత్యగౌరి (అనపర్తి)	: హరిహర వీరమల్లు
సూర్యశ్రీ (అనపర్తి)	: హరిహర వీరమల్లు
ఫార్చ్యూన్ సినిమాస్(రాజానగరం)	: హరిహర వీరమల్లు
రామకృష్ణ(కోరుకొండ)	: జూనియర్
గీతాసినిమాస్ (సీతానగరం)	: హరిహర వీరమల్లు
శ్రీనివాస (గోకవరం)	: జూనియర్
టీడీ సినీ మ్యాక్స్ (గోకవరం)	: హరిహర వీరమల్లు
లలితామహల్(రంపచోడవరం)	: హరిహర వీరమల్లు
నవయుగ(చింతూరు)	: హరిహర వీరమల్లు

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
మంగళవారం 29 జూలై 2025 | 5





ఏమిటమ్మా.. నీ సమస్య!

రాజమహేంద్రవరం సిటీ, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ఏమిటమ్మా నీ సమస్య.. నాకు చెప్పు పరిష్కరిస్తా అంటూ ఎస్పీ ఒక దివ్యాంగురాలి చెంతకు వచ్చారు. తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్‌కు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన మొత్తం 31 మంది జిల్లా ఎస్పీ నరసింహకిశోర్‌కు అర్జీలు అందించి వెళ్లారు. ఒక దివ్యాంగ మహిళ పీజీఆర్ఎస్‌కు వచ్చినా మెట్లు ఎక్కి లోపలకు వెళ్లలేని పరిస్థితి..ఈ విషయం తెలుసుకున్న ఎస్పీ నేరుగా ఆమె వద్దకే వచ్చి మాట్లాడి సమస్య తెలుసుకున్నారు. ఫ్రెండ్లీ పోలీస్ అంటే ఏంటో చేసి చూపించారు.

ఐవీఎఫ్ కేంద్రాలపై ఫిర్యాదులుంటే..
డయల్ 81255 67830

ఆంధ్రజ్యోతి వార్తకు డీఎంహెచ్‌వో స్పందన

రాజమహేంద్రవరం అర్బన్, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఐవీఎఫ్, సరోగసీ కేంద్రాల్లో ప్రభుత్వ ప్రమాణాలకు విరుద్ధంగా ఏదైనా జరిగితే తగిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో డాక్టర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఆంధ్రజ్యోతి దినపత్రికలో సోమవారం "అమ్మబడును".. అమ్మతనానికో రేటు శీర్షికన ప్రచురితమైన వార్తకు ఆయన స్పందించారు. ఐవీఎఫ్ కేంద్రాలపై ఎలాంటి ఫిర్యాదులున్నా సెల్ 81255 67830 నెంబరుకు ఫోన్ చేయవచ్చన్నారు. సమాచారం ఇచ్చిన వారి విషయంలో గోప్యత పాటించడం జరుగుతుందన్నారు. ప్రతి కేంద్రాన్ని డిస్ట్రిక్టు అప్రోప్రియేట్ అథారిటీ తరఫున పరిశీలించి ఏఆర్‌టీ, సరోగసీ చట్టం 2021 మార్గదర్శకాల ప్రకారం మానిటరింగ్ చేయడం జరుగుతున్నదన్నారు.

సేవ్ ట్రీ



వృక్షో రక్షతి.. రక్షితః అనేది నానుడి.. వృక్షాలను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని అర్థం.. ప్రస్తుతం ఏం చేస్తున్నారు.. వృక్షాలను భక్షించేస్తున్నారు.. ఇంట్లో వెలుతురు రావడం లేదని చెట్లను కొట్టించేవారు కోకొల్లలు.. ప్రకృతి పరిరక్షణ దినోత్సవంలో భాగంగా నిడదవోలు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు చెట్టు విశిష్టతను తెలియజేసి ఇలా సేవ్ ట్రీ ఆకారంలో ఉండి అవగాహన కల్పించారు. - నిడదవోలు



జయలక్ష్మి వచ్చేనా!

జయలక్ష్మి సొసైటీ శఠగోపం

(కాకినాడ,ఆంధ్రజ్యోతి)

ఉమ్మడి జిల్లాలో జయలక్ష్మి సొసైటీ కుంభకోణం బాధితులు ఉసురోమంటున్నారు. స్కాం జరిగి మూడేళ్లు దాటేసినా న్యాయం జరగక లబోదిబోమంటున్నారు. పోగొట్టుకున్న సొమ్ము చేతికి రాక విలవిల్లాడుతున్నారు. ఇంట్లో పిల్లల పెళ్లిళ్లు తదితర కారణాలకు చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక నరకయాతన పడుతున్నారు. సీజ్ చేసిన రూ.450 కోట్ల విలువైన ఆస్తుల్లో కొంతైనా వేలం వేసి చిన్న డిపాజిటర్లకు డబ్బులు చెల్లించే వీలున్నా సీఐడీ కనీసం ఆ దిశగా ప్రయత్నం చేయక పోవడంతో బాధితులు అల్లాడుతున్నారు. నష్టపోయిన వారికి చెల్లించడానికి కనీసం 40 శాతం రూ.200 కోట్లు మంజూరు చేయాలని కలెక్టర్ శాన్ మోహన్ సైతం లేఖ రాసినా ఉలుకూపలుకు లేదు. మరో పక్క డిపాజిటర్ల సొమ్ము రూ.43 కోట్లు కొట్టేసి లండన్ పారిపోయిన ఉదయ శంకర్‌ను సీఐడీ ఇప్పటికీ వెనక్కు రప్పించలేక పోయింది. దీంతో తమకెప్పుడు న్యాయం జరుగుతుందంటూ డిపాజిటర్లు రోదిస్తున్నారు.దీనిపై కలెక్టర్ శాన్‌మోహన్ వివరణ కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని,సాధ్యమైనంత వరకు భూముల వేలం లేదంటే రూ.200కోట్లు మంజూరయ్యేలా మరో సారి ప్రభుత్వంతో మాట్లాడతానని తెలిపారు.

సూత్రధారులు వీళ్లే..

కుంభకోణానికి ప్రధాన సూత్రదారులుగా జయలక్ష్మి సొసైటీ ఛైర్మన్ రాయవరపు సీతారామాంజనేయులు, వైస్ ఛైర్మన్ రాయవరపు బదరీ విశాలాక్ష్మి, డైరెక్టర్లు రాయవరపు జయమణి, చక్ర భాస్కరరావు, ప్రబల మల్లికార్జునరావు, మంగ శంపల్లి వెంకట సుబహ్మణ్యకుమార్, వారణాసి శాంతేశ్వరరావు, దూళ్ల శ్రీనివాస్, ఆర్ నాగేశ్వరరావు, జయశంకర్‌లుగా నిర్ధారించి నిందితులను అరెస్ట్ చేసి కోర్టుకు తరలించారు. 159 మంది నిందితులపై సీఐడీ కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచింది. వీరికి సంబంధించిన 98 ఆస్తులకు చెందిన రూ.450 కోట్ల విలువైన స్థిరాస్తులను సొసైటీ చొరవతో సీఐడీ సీజ్ చేసి కోర్టుకు సమర్పించింది. రుణాలు తీసుకున్న 235 మందిపై ట్రిబ్యునల్‌లో కేసు నమోదు చేయగా ఇప్పటి వరకు 40 మందిపై కోర్టులో నెంబర్ దాఖలైంది.

ఏళ్ల గడుస్తున్నా న్యాయమేది?

ఈ కుంభకోణానికి సంబంధించి ఇప్పటికీ బాధితులకు న్యాయం జరగలేదు. స్వాధీనం చేసుకున్న ఆస్తులను వేలం వేసి డిపాజిట్‌దారులకు చెల్లింపులు జరిగేలా సీఐడీ ప్రయత్నం చేయాలి. కానీ అదేదీ ఇంకా జరగలేదు. రెడ్ కార్నర్ నోటీసు ద్వారా ఉదయశంకర్‌ను అరెస్ట్ చేసి అప్పుడు వేలం వేయాలని సీఐడీ భావిస్తున్నా అది సాధ్యం కావడం లేదు. ఇదిలా ఉండగా బాధితులకు 40 శాతం కింద రూ.200 కోట్లు తక్షణం విడుదల చేయాలని గతేడాది అక్టోబరులో జిల్లా కలెక్టర్ శాన్‌మోహన్ డీజీపీకి లేఖరాశారు.తద్వారా చిన్న డిపాజిటర్లకు మేలు జరుగుతుందని వివరించారు. చిరు డిపాజిటర్లను దృష్టిలో ఉంచుకుని రూ.200 కోట్లు మంజూరు చేయడం పెద్ద కష్టమైన పనే కాదు.స్థిరాస్తుల వేలం లేదా తాత్కాలిక సర్దుబాటు కింద నిధులు మంజూరు చేసి డిపాజిటర్లకు చెల్లించాల్సి ఉండగా, సీఐడీ కనీసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం లేదు. గత నెలాఖరులోగా 25 శాతం మేర బాధితులకు నగదు పంపిణీ చేసే విధంగా కృషి చేస్తున్నట్టు పాలకవర్గం ప్రకటించినా జరగలేదు. దీంతో న్యాయం కోసం బాధితులు రోడ్డెక్కుతున్నారు. ఇప్పటికే 80మంది చనిపోయారు.కనీసం మృతి చెందిన కుటుంబాలను ఆదుకునేందుకు పాలకవర్గం,అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

ఎవరెవరు ఎంతిచ్చారు..

వాస్తవానికి బాధితుల్లో ఎక్కువగా రూ.లక్షలోపు డిపాజిట్‌దారులు 13,249 మంది ఉండగా రూ.32.72 కోట్లు చెల్లించాల్సి ఉంది. రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల్లోపు డిపాజిటర్లు 2,384 మంది ఉండగా రూ.37.83 కోట్లు చెల్లించాలి. రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల్లోపు 810 మంది ఉండగా వీరికి రూ.27.99 కోట్లు, రూ.5 లక్షల్లోపు బాధితులు 677 మందికి రూ.30.41 కోట్లు, రూ.5 లక్షలు ఆపైన 2,563 మంది ఉండగా వీరికి రూ.349 కోట్లు చెల్లించాలి.రూ.582 కోట్ల కుంభకోణంలో వైస్ ఛైర్మన్ విశాలాక్ష్మి ఒక్కరే ఎటువంటి సెక్యూరిటీ లేకుండా బినామీలతో సుమారు రూ.300 కోట్లు కొట్టేయడం గమనార్హం.

రూ.582 కోట్లు కొట్టేశారు...

కాకినాడ రూరల్‌లోని సర్పవరం జంక్షన్ ప్రధాన కేంద్రంగా 1999లో ఏర్పాటైన ది జయలక్ష్మి మ్యూచువల్ ఎయిడెడ్ మల్టీపర్పస్ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్ సంస్థ మూడున్నరేళ్ల కిందట ఖాతాదారులకు నిలువునా శఠగోపం పెట్టింది. అధిక వడ్డీల ఆశ చూపించి ఉమ్మడి తూర్పు, ఉమ్మడి పశ్చిమ, కృష్ణా, విశాఖ జిల్లాల్లో 29 బ్రాంచిల ద్వారా 19,600 మంది నుంచి రూ.582 కోట్ల వరకు డిపాజిట్లు వసూలు చేసి బిచాణీ ఎత్తేసింది. బాధితుల ఆందోళనలతో జిల్లా సహకారశాఖ, సీబీసీఐడీ అధికారులు విచారణ పూర్తి చేసి రూ.582 కోట్ల మేర ఆర్థిక మోసానికి పాల్పడినట్టు గుర్తించారు. 348 పేజీల నివేదికను 2023లో ప్రభుత్వానికి అందించారు. 19 వేల మంది నుంచి రూ.458 కోట్లు డిపాజిట్లు సేకరించినట్టు, 2,245 మందికి రూ.455.78 కోట్లు రుణాలు ఇచ్చినట్టు తేల్చారు. రుణాల్లో కేవలం రూ.120 కోట్లకు మాత్రమే లెక్కలుండగా మిగిలి నవన్నీ బినామీ రుణాలుగా గుర్తించారు. ప్రధానంగా 49 మంది రుణాల కింద రూ.43.04 కోట్లు వైస్ ఛైర్మన్ విశాలాక్ష్మి మేనల్లుడు ఆకెళ్ల ఉదయశంకర్ నొక్కేశాడని గుర్తించారు.లండన్ పారిపోయిన ఉదయశంకర్‌ను రప్పించేందుకు సీఐడీ అధికారులు రెడ్‌కార్నర్ నోటీసు సైతం జారీ చేశారు.

- రూ.582 కోట్ల కుంభకోణం
- మూడేళ్లు దాటినా నేటికీ అంతే
- రూ.450 కోట్ల ఆస్తులు సీజ్
- అమ్మేసే వీలున్నా అడుగులు నిల్
- రోడ్డెక్కుతున్న బాధితులు
- డిపాజిటర్లు 19,600 మంది
- ఇప్పటికే 80 మంది మృతి
- రూ.200 కోట్లకు కలెక్టర్ ప్రయత్నం
- అయినా కానరాని స్పందన

సీఎం చంద్రబాబును కలుస్తాం..

త్వరలోనే సీఎం చంద్రబాబును కలుస్తాం. బాధితుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఆర్డినెన్స్ జారీ చేయాలి. ఇప్పటికీ ఒక్క కేసుకీ సేల్ ఆర్డర్ రాకపోవడంతో బాధితులు ఆందోళనలో ఉన్నారు. రూ.300 కోట్ల ఆస్తులపై ట్రిబ్యునల్‌కి వెళ్లగా 11 కేసులకు కోర్టు డిక్రీ ఇచ్చింది.తీర్పు తొందర్లో వస్తే వెంటనే ఆస్తుల వేలం నిర్వహిస్తాం.
- గంగిరెడ్డి త్రినాథరావు, సొసైటీ చైర్మన్



గోకవరంలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో బాధితుల సమస్యలు వింటున్న జేసీ చిన్నరాముడు

సమస్యల పరిష్కారానికే పీజీఆర్ఎస్

గోకవరంలో జేసీ చిన్నరాముడు

గోకవరం, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జేసీ చిన్నరాముడు అన్నారు.గోకవరం తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి హాజరై అర్జీలు స్వీకరించారు. 69 అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. వీటిలో 35 అర్జీలు సత్యసాయి తాగునీటి సరఫరా పథకం కార్మికులు నుంచి అందాయని తెలిపారు. కంటి చూపు పూర్తిగా లేదు. మరొక మనిషి సహాయం చేస్తేనే ముందుకు అడుగు పడేది. ఆలనా పాలనా చూసే వాళ్లు కరువయ్యారు. ప్రభుత్వ పింఛనుకు అన్ని అర్హతలున్నా ఆ భాగ్యం కలగడంలేదని గుమ్మళ్ల దొడ్డి గ్రామానికి చెందిన ఇంజరపు రాంబాబు వాపోయాడు. సుమారు 60 ఏళ్ల పైనుంచి ఎకరం 40 సెంట్లు బండి దారిని సాగు చేసుకుంటున్నా. ఇపుడు ఆ భూమిని వేరేవారికి అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి సార్ నాకు కాళ్లు అసలు పని చేయవు. ఎవరైనా ఎత్తుకొని తీసికెళ్తేనే నా వ్యవహారాలు చక్కబెట్టుకోగలను అని తంటికొండ గ్రామానికి చెందిన ముమ్మిడిశెట్టి రమేష్ అనే దివ్యాంగుడు జేసీ వద్ద తమ గోడు విలపించుకున్నాడు. కాళ్ళు చేతులు చచ్చుబడి పూర్తి దివ్యాంగుడైన తనకు ప్రభుత్వం నుంచి రూ.6 వేలు మాత్రమే అందుతున్నాయి. దయచేసి రూ.15 వేల పింఛను అందేలా చర్యలు తీసుకోవాలని అచ్యుతాపురం గ్రామానికి చెందిన కోలా శివాజీ వేడుకున్నాడు. తన భార్యను ప్రసవం నిమిత్తం గోకవరం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్తే అక్కడి వైద్యులు చేసిన ఆపరేషన్ వికటించి సుమారు ఏడాదిగా తన భార్య అనారోగ్యంతో బాధపడుతుందని ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఓ బాధితుడు జేసీ వద్ద లబోదిబోమన్నాడు. సుమారు 19 నెలలు నుంచి జీతాలందక కుటుంబ పోషణ కష్టతరంగా మారిందని సత్యసాయి తాగునీటి సరఫరా కార్మికులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. గోకవరంలో ప్రజలను భయభ్రాంతలకు గురి చేస్తున్న కోతులు, కుక్కల నివారణకు చర్యలు చేపట్టాలని జడ్పీటీసీ మాజీ సభ్యుడు పాలూరి బోస్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి బి.లక్ష్మీనారాయణ, డీఎంహెచ్‌వో కె.వెంకటేశ్వరరావు, డీసీహెచ్ఎస్ పద్మ, ఎంపీడీవో గోవింద్, ఇన్‌చార్జ్ తహశీల్దార్ పి.సాగర్ పాల్గొన్నారు.



అర్జీ పరిశీలిస్తున్న డీఆర్‌వో

కలెక్టరేట్‌కు 191 అర్జీలు

రాజమహేంద్రవరం రూరల్ జూలై 28 (ఆంధ్రజ్యోతి): జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు 191 అర్జీలు వచ్చాయని డీఆర్‌వో టి.సీతారామమూర్తి తెలిపారు.ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎంఆర్ఆర్.ప్రేమ్ కుమార్, ముఖ్యప్రణాళిక అధికారి ఎల్.అప్పలకొండ, డీఆర్‌డీఏ పీడీ మూర్తిలతో కలిసి అర్జీలు స్వీకరించారు.



ఏం చేద్దాం.. ఎటెల్దాం!

- వైసీపీ కేడర్‌లో తీవ్ర అంతర్మథనం
- పెద్ద నేతల అవినీతి.. కేడర్‌లో అయోమయం
- ఐదేళ్ల దోపిడీపై అవాక్కవుతున్న ప్రజానీకం

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

వైసీపీ కేడర్‌లో అంతర్మథనం మొదలైంది. ఎన్నికల ముందే పార్టీ పెద్దల వైఖరితో దిగాలుపడిన పార్టీశ్రేణులు, నేతలు ఓటమి తర్వాత మరింత నిర్వీర్యమైపోయారు. వైసీపీ అధికారంలో ఉండగా చేసిన అవినీతి, అక్రమాలన్నీ సాక్షాధారాలతో బయటపడుతుండడం.. ఒక్కొక్కరూ జైలు పాలవుతుండడంతో తమ భవిష్యత్ ఏంటనే ఆలోచన క్యాడర్‌లో మొదలైంది. నేతల్లో నియోజకవర్గాల పునర్విభజన భయం పట్టుకుంది.2019 ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి పార్టీని గెలిపిస్తే జగన్ సీఎం అయిన తర్వాత క్యాడర్‌ను వదిలేశారు. వలంటీర్ల పేరుతో గ్రామ నేతల నెత్తిన కుంపటి పెట్టి విలువ లేకుండా చేశారు. స్థానిక సంస్థల ఆదాయాలను వేరే వాటికి మళ్లించి పాలకవర్గాలను నిర్వీర్యం చేశారు. దీంతో అప్పట్లోనే గ్రామ స్థాయి నుంచి కార్యకర్తల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది.. ఇప్పుడు అది పెరిగి పెద్దదైంది. మనం పార్టీ కోసం అంత చేస్తే మనం కోసం జగన్ ఏం చేయలేదనే ధోరణి పెరిగింది. దీంతో కేడర్ పార్టీకి దూరంగా ఉంటుంది. అప్పట్లో వైవీ సుబ్బారెడ్డిని గోదావరి జిల్లాల కోఆర్డినేటర్‌గా ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులపై కుంపటిలా పెట్టిన సంగతి తెలిసిందే. ఆయన వల్ల కొన్ని గ్రూపులు తయారయ్యాయి. తర్వాత మిథున్ రెడ్డిని కోఆర్డినేటర్‌గా నియమించగా ఆయన మైన్స్, ఇతర ఆదాయ మార్గాలపై దృష్టి పెట్టారు. నాడు ఇలా ఎవరికి వారు అవినీతికి పాల్పడడంతో నేడు కేడర్‌లో పట్టు లేకుండా పోయింది.గత ఎన్నికల్లో చాలా మంది తమకు ఏదో ఒక పార్టీ అంటూ ఉండాలి కదా అని స్థానిక రాజకీయాల వల్ల పనిచేశారు. చివరకు దారుణంగా వైసీపీ ఓడిపోయిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో చాలా మంది నేతలు మౌనందాల్చారు. పలువురు పార్టీలు మారారు. ఎమ్మెల్యేలు, ఎంపీలుగా పోటీ చేసిన వారు మాత్రం వారికి మరో ప్రత్యామ్నాయం దొరికే పరిస్థితి లేక ఏదో ఉన్నామనిపిస్తున్నారు. పూర్తిస్థాయిలో జనంలోకి రాలేకపోతున్నారు. వైసీపీ అధిష్ఠానం ఇటీవల ఏ పిలుపు ఇచ్చినా అసలు నేతలు పట్టించుకోకపోవడం గమనార్హం. కొంత మంది మాత్రమే ఏదో రోడ్డుపైకి వచ్చి మమ అనిపిస్తున్నారు. వారి వెంట కేడర్ ఉండడంలేదు.పైగా అధికార కూటమి ప్రభుత్వం గత అక్రమాలన్నీ ఆధారాలతో తవ్వుతుండడంతో ప్రజలతో పాటు పార్టీ శ్రేణులు అవాక్కవుతున్నాయి. ఇసుక, మైన్స్, మద్యం ఇలా అన్నింటా దోపిడీయే ప్రధానంగా సాగడం పట్ల ప్రజలు విస్మయం చెందుతున్నారు. నాటి అరాచకాలన్నీ గుర్తు చేసుకుని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల వద్దకు ఏ ముఖంతో వెళ్లాలో అర్థం కాని పరిస్థితిలో కేడర్ మునిగిపోయింది. అవకాశం ఇస్తే కూటమి వైపు చూస్తున్నారు.



జిల్లాలో 10 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో భవనాలు 786 మాత్రమే

ఓస్.. ఇంతేనా!

- పన్ను మదింపుపై సర్కారు ఆదేశాలు
- క్షేత్రస్థాయి పరిశీలనకు సూచన
- ప్రత్యేక బృందాల ఏర్పాటు
- తూతూ మంత్రంగా తనిఖీలు
- ఇష్టానుసారం నివేదికలు
- రాజానగరంలో 117
- రాజమండ్రి రూరల్‌లో 30
- విస్తుపోతున్న అధికారులు

ప్రభుత్వం చెబితే చేయాలా? మన దందా మనదే.. ? ఉన్నతాధికారులేమైనా వస్తారా.. చూస్తారా..? మనం చెప్పిందే వేదం.. మనం రాసిందే నివేదిక ఇదీ కిందిస్థాయి పంచాయతీ అధికారుల తీరు.. జిల్లాలో 10 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో కట్టిన భవనాల లెక్క తీసి పన్ను మదింపు చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో సదరు ఉద్యోగులు రంగంలోకి దిగారు.. తీరా వారిచ్చిన నివేదిక ప్రకారం తూర్పుగోదావరి జిల్లా మొత్తం కేవలం 786 భవనాలు మాత్రమే ఉన్నాయంట.. ఒకసారి ఉన్నతాధికారులు రంగంలోకి దిగితే అసలు లెక్క తేలుతుంది..


రాజమహేంద్రవరం రూరల్, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీల ఆదాయం పెంచే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది. పంచాయతీల పరిధిలో 10 వేలు చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన అన్ని రకాల భవనాలకు సంబంధించి పన్నులు పరిశీలించాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. నిబంధనల ప్రకారం కొలతలు వేసి పన్ను మదింపు చేశారా లేక అవకతవకలు జరిగాయా అన్నదానిపై క్షేత్ర స్థాయిలో భవనాలు పరిశీలించి మరలా పన్ను మదింపు చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో జిల్లా పంచాయతీ అధికారి శాంతామణి పక్క మండలాల డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులను బృందాలుగా ఏర్పాటు చేశారు.క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లి భవనం స్థితిగతులు, ప్లాన్ ప్రకారం నిర్మాణాలు చేపట్టారా.. వాటికి అనుగుణంగా పన్ను మదింపు చేశారా అన్న విషయాలను లోతుగా పరిశీలించి ఫొటోలు సంబంధిత యాప్‌లో అప్‌లోడ్ చేయాలంటూ పేర్కొన్నారు. భవనాల పన్ను మదింపులో తేడాలు పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేశారు. అక్కడ వరకు బాగానే ఉంది. అయితే జిల్లా పంచాయతీ అధికారి ఇచ్చిన ఉత్తర్వుల్లో జిల్లాలో 10 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న నిర్మాణాలు మెత్తం 786 భవనాలు మాత్రమే పేర్కొనడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనపర్తి మండలంలో 92 అసెస్‌మెంట్లు, బిక్కవోలు మండలంలో 24, చాగల్లు మండలంలో 94, దేవరపల్లి మండలంలో 94, గోకవరం మండలంలో 13, గోపాలపురం మండలంలో 29, కడియం మండలంలో 52, కోరుకొండ మండలంలో 18, కొవ్వూరు మండలంలో 14, నల్లజర్ల మండలంలో 40, నిడదవోలు మండలంలో 19, పెరవలి మండలంలో 24, రాజమహేంద్రవరం రూరల్ మండలంలో 30, రాజానగరం మండలంలో 117, రంగంపేట మండలంలో 31, సీతానగరం మండలంలో 9, తాళ్ళపూడి మండలంలో 25, ఉండ్రాజవరం మండలంలో 20 ఉన్నాయి.ఈ లెక్క ఎలా తేల్చారన్నది ప్రస్తుతం ప్రశ్నగా ఉంది. దీనిపై డీపీవో శాంతామణిని ప్రశ్నించగా జిల్లా వ్యాప్తంగా 10 వేలు చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన భవనాల జాబితా పంచాయతీ రాజ్ కమిషనరేట్ కార్యాలయం నుంచి వచ్చిందని చెప్పడం గమనార్హం.

ఇదీ రిటైర్డ్ ఉద్యోగుల మాట..

రాజమహేంద్రవరం రూరల్, రాజానగరం నియోజకవర్గం పరిధిలోనే ప్రైవేటు పాఠశాలలు, కల్యాణ మండపాలు, వ్యాపార సముదాయాలు, పరిశ్రమలు, తదితర భవనాలే వందల సంఖ్యలో ఉంటాయని ఆ శాఖకు చెందిన రిటైర్డ్ ఉద్యోగులే చెబుతున్నారు. స్వర్ణ పంచాయతీ యాప్‌లో కొన్ని భవనాలు నమోదు చేయలేదా.. లెక్క తప్పిందా.. లేక తప్పించారా.. అన్న దానిపై ఉన్నతాధికారులు దృష్టి సారిస్తే ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు ఆదాయం చేకూరుతుందని పలువురు చెబుతున్నారు.

కడియపులంక సర్పంచ్ పదవికి
ఆగస్టు 10న ఉప ఎన్నిక

కడియం, జూలై 28(ఆంధ్రజ్యోతి): మేజర్ గ్రామ పంచాయతీ కడియపులంక సర్పంచ్ ఉప ఎన్నికకు నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని నోటిఫికేషన్ విడుదల చేసినట్టు ఎంపీడీవో రమేష్ సోమవారం తెలిపారు. సర్పంచ్ అమ్మాణీ దురదృష్టవశాత్తు మృతి చెందడంతో ఎన్నిక అనివార్యమైంది. దీంతో ఉపసర్పంచ్ పాటంశెట్టి రాంజీ ఇన్‌చార్జి సర్పంచ్‌గా ఉన్నారు. ఎన్నికలు నిర్వహించాలంటూ పలువురు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఉత్తర్వులు జారీ చేశారు. కడియపులంక పంచాయతీ కడియపులంక, బుర్రిలంక, వెంకయ్యపేట పరిధిలో 15,153 మంది ఓటర్లున్నారు. ఈ నెల 30, 31, వచ్చే నెల 1వ తేదీ వరకు ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల ప్రక్రియ జరుగుతుందన్నారు.2వ తేదీ ఉదయం 8 గంటల నుంచి నామినేషన్ల పరిశీలన, 3, 4 తేదీల్లో అప్పీలు, 5వ తేదీ 3 గంటల్లోపు నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అభ్యర్థుల జాబితా ప్రకటిస్తారన్నారు. 10వ తేదీ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎన్నిక నిర్వహించగా 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభిస్తారు.



8
పెరుగుతూ..తగ్గుతూ..
గోదావరి

వృద్ధులను నిర్లక్ష్యం చేస్తే మూడు నెలల జైలు

సాగుకు ఇబ్బందుల్లేకుండా చర్యలు : ఎమ్మెల్యే


కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి, తదితరులు

తాళ్లపూడి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): రైతాంగానికి సాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ స్థానే కొత్తది వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం రాత్రి పైడిమెట్ట ఎత్తిపోతల పథకంలోని 750 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ పూర్తిగా కాలిపోయింది. ఆ ప్రదేశాన్ని చూసేందుకు ఎమ్మెల్యే సోమవారం విచ్చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ట్రాన్స్‌ఫార్మర్ గతంలో పాడైతే రిపేరు చేయించారని, దానికి ఆరు నెలలు వారంటీ ఇచ్చారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎత్తిపోతల పథంలో ఒక్క ట్రాన్స్‌ఫార్మర్ మీద మాత్రమే రైతాంగానికి నీరు అందిస్తున్నారని, త్వరలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యుడు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ చౌదరి, ఎత్తిపోతల పథకం అధ్యక్షుడు ముళ్లపూడి శ్రీరామచంద్రమూర్తి, నామన పరమేశ్వరరావు, కొప్పాక కోట్నీస్, గన్నిన సత్తిబాబు, యువగళం నాయకులు కూచిపూడి గణపతి, జనసేన గంటా కృష్ణ, నామా నరేంద్ర, తహశీల్దార్ లక్ష్మీలావణ్య, ఏఈ శ్రీనివాస్, ఏర్‌ఐ రామకృష్ణ వీఆర్‌వోలు విజయ, లీలావతి, కార్యదర్శి నందిరాజు, తదితరులు పాల్గొన్నారు.

'ప్రకృతి సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత'


ఔషధ మొక్కల ప్రదర్శనలో ఏబీఎన్ కళాశాల విద్యార్థులు

కొవ్వూరు, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని పట్టణంలోని ఏబీఎన్, పీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.రామ్మోహన్ అన్నారు. సోమవారం అల్లూరి బాపినీడు,పెండ్యాల రంగరావు డిగ్రీ కళాశాలలో లైఫ్ సైన్సు, ఈకో క్లబ్ సభ్యులు సంయుక్తంగా ప్రపంచ ప్రకృతి సంరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రకృతి, సంరక్షణపై పోస్టర్ ప్రజంటేషన్‌ను ప్రత్యక్ష ఉదాహరణతో వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం. రామ్మోహన్, వైస్ ప్రిన్సిపాల్ డా.వై.రమేష్ మాట్లాడుతూ ప్రకృతిని సంరక్షించుకోవాలంటే సమాజం నుంచి ప్లాస్టిక్ మహమ్మారిని పూర్తిగా నిషేధించాలన్నారు. కార్యక్రమంలో ఈకో క్లబ్ కోఆర్డినేటర్ బి.రత్నదీపిక, లైఫ్ సైన్సు అధ్యాపకురాలు డి.మాధురిదేవి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

తాడిపర్రులో స్వచ్ఛసర్వేక్షణ్ బృందం పర్యటన


గ్రామంలోని ఓ పాఠశాలలో వాటర్ ట్యాంక్‌ను పరిశీలిస్తున్న కేంద్ర బృందం ప్రతినిధులు

ఉండ్రాజవరం, జూలై 28 (ఆంధ్రజ్యోతి): తాడిపర్రులో సోమవారం స్వచ్ఛసర్వేక్షణ్ కేంద్ర బృందం పర్యటించింది. దీనిలో భాగంగా ఆ బృందం ప్రతినిధులు పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలు, అక్కడ పిల్లలకు అందుతున్న భోజనం, ఇతర సదుపాయాలు, న్యూట్రిన్ గార్డెన్‌లను బృందం ప్రతినిధులైన మధుమతి, రవికిరణ్ పరిశీలించారు. పాఠశాలలు, ఎస్‌డబ్ల్యూఎమ్ షెడ్డులను, హెల్త్ సబ్‌సెంటర్‌ను, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి, నివేదిక తీసుకున్నారు. గ్రామంలో పారిశుధ్యం, ఇతర అంశాలను పరిగణలోనికి తీసుకుని నివేదికను కేంద్రప్రభుత్వానికి అందజేస్తామని వారు వివరించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు, ఈవోపీఆర్డీ కె. ఆంజనేయశర్మ, ఏఈ భవాని, మండల శానిటేషన్ కోఆర్డినేటర్ కత్తుల ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి పి. ములసయ్య, అంగన్‌వాడీ వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

గోకవరం, జూలై 28 (ఆంధ్రజ్యోతి): అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సత్యసాయి తాగునీటి సరఫరా పథకం కార్మికులు సోమవారం గోకవరంలో నిరసనకు దిగారు. తారకరామ్‌నగర్‌లో సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్ర, పలువురు మహిళలతో కలిసి ఆందోళన చేపట్టారు.

మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టిసారించాలి

● ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముప్పిడి, చైర్‌పర్సన్

కొవ్వూరు, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో మున్సిపల్ అధికారులు వైఫల్యం చెందుతున్నారని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ బావన రత్నకుమారి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ, అత్యవసర సమావేశం జరిగింది. దీనికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంలో నియోజకవర్గంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అలాగే ప్రధానంగా పట్టణ ప్రజల నుంచి డ్రైనేజీలు తీయడం లేదని, చెత్త తరలించడం లేదని, వీధిదీపాలు వెలగడం లేదని, తాగునీరు


సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు

పూర్తిస్థాయిలో అందడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. గోదావరి పుష్కరాల నాటికి పట్టణంలోని అన్ని రోడ్లు సీసీ రోడ్లు వేసుకునేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. పట్టణాభివృద్ధికి రుడా నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు. దీనిక రూ. నాలుగు కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. టీడీపీ ఫ్లోర్ లీడర్ సూరపనేని చిన్ని మాట్లాడుతూ పట్టణంలోని రాజీవ్‌కాలనీ, బ్రిడ్జిపేట, శ్రీనివాసపురం, ఔరంగాబాద్‌లలో వివిధ పనులకు సంబంధించి రూ. నాలుగు కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. చైర్‌పర్సన్ బావన రత్నకుమారి మాట్లాడుతూ ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు తొలగింపుకు సంబంధించి సచివాలయ శానిటరీ, ఎమినిటీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. వైస్‌చైర్మన్ మన్నె పద్మ, కంటమణి రమేష్‌బాబు మాట్లాడుతూ విద్యుత్ దీపాలు వెలగడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని చర్యలు తీసుకోవాలన్నారు. కమిషనర్ జి.సందీప్ మాట్లాడుతూ తాగునీటి సరఫరాలో గతం కంటే ఇబ్బందులను అధిగమించామన్నారు. కంటమణి రమేష్‌బాబు మాట్లాడుతూ పట్టణంలోని జగనన్నకాలనీలు 1,2,3 లకు వెళ్లే రోడ్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, తాత్కాలికంగా గుంతలకు మరమ్మతులు చేయించాలన్నారు.

రుడా నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి

గోష్పాదక్షేత్రం వద్ద గోదావరి బండ్‌పై రూ. 1.50 కోట్లు రుడా నిధులతో పార్కులో అభివృద్ధి పనులు చేపట్టారు. అయితే అప్పటి రుడా చైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి చైర్మన్ పదవి ముగుస్తుందని పనులు పూర్తికాకుండానే అసంపూర్తిగా ఉన్నప్పుడే పార్కును ప్రారంభించారు. ఇప్పటివరకు వినియోగంలోకి తీసుకురాలేదు. ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేకుండా దుర్వినియోగానికి గురయ్యాయని, విచారణ చేపట్టి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ కౌన్సిలర్ పిల్లలమర్రి మురళీకృష్ణ చైర్‌పర్సన్‌కు వినతిపత్రం అందజేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

ధనుంజయుడికి పలువురు ప్రముఖుల పరామర్శ


సూర్యారావు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి, బాపిరాజు

దేవరపల్లి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): దుద్దుకూరుకి చెందిన పారిశ్రామిక వేత్త, టీడీపీ నేత కరుటూరి ధనుంజయుడి తండ్రి, మాజీ సర్పంచ్ సూర్యారావు ఇటీవల మృతి చెందటంతో సోమవారం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు, మాజీ జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా సూర్యారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు ఆండ్రూ అనిల్, టీడీపీ నేతలు ముళ్లపూడి దొరాజీ చౌదరి, గన్నమని హరికృష్ణ, పెనుమత్స సుబ్బరాజు, ఉప్పులూరి రాంబాబు, బళ్లా సూర్యచక్రం, జమ్ముల సతీశ్, కొయ్యలమూడి తాతారావు, ఆచంట చినశేషారావు పాల్గొన్నారు.

నూతన వ్యవసాయ విధానాలతో అధిక దిగుబడులు

● ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ● నల్లజర్లలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ మేళా


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మద్దిపాటి, తదితరులు

నల్లజర్ల, జూలై 28 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయంలో నూతన విధానాలతో అధిక దిగుబడులు పొందవచ్చని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. నల్లజర్ల నిమ్మకాయల మార్కెట్ వద్ద ఉద్యాన శాఖ, త్రీఎఫ్ ఆయిల్ పామ్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం మెగా ఆయిల్ ఫాం ప్లాంటేషన్ మేళాను నిర్వహించారు. త్రీఎఫ్ ఆయిల్ మేనేజర్ విజయ్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి రైతుకు సాంకేతిక పరిజ్ఞానం అవసరమన్నారు. జడ్పీ మాజీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు మాట్లాడుతూ ఆయిల్ పామ్ కంపెనీలు గెలలు కోసే కార్మికులకు ఇన్సూరెన్స్ కల్పించి, వారికి పరిపక్వం అయ్యే గెలలు కోసే విధంగా శిక్షణ అందించాలన్నారు. ముందుగా కొయ్యలమూడి దుర్గావర ప్రసాద్ వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ మొక్కలను ఎమ్మెల్యే, ముళ్లపూడి కలిసి నాటారు. అనంతరం 30 సంవత్సరాల నుంచి ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులు చీపురుగూడెం ఎంపీటీసీ రాఫూరి వెంకట రమణ,చెల్లు సత్యనారాయణ, బళ్ల నాని, తాతిన గంగరాజు, ఆలపాటి ధర్మరాజు,అల్లూరి సీతా రాంబాబును ఘనంగా సత్కరించారు. అనంతరం పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి మల్లికార్జునరావు, జిల్లా సూక్ష్మ నీటి పారుదల అధికారి దుర్గేశ్, ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మీరాసాహెబ్, టీడీపీ మండలాధ్యక్షుడు తాతిన సత్యనారాయణ, పసుమర్తి రతీష్, ఏలేటి సత్యనారాయణ (జేడీ)ఉద్యాన శాఖ అధికారిణి బబిత,ఏవో సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

డివిజనల్ పీజీఆర్ఎస్‌కు 20 ఫిర్యాదులు


ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కేఆర్‌సీ తహశీల్దార్ అచ్యుతకుమారి

కొవ్వూరు, జూలై 28 (ఆంధ్రజ్యోతి): కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే డివిజనల్ పీజీఆర్ఎస్‌కు 20 ఫిర్యాదులు అందినట్టు కేఆర్‌సీ తహశీల్దార్ అచ్యుతకుమారి తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చిన అర్జీలను ఆయాశాఖల అధికారులకు పంపించి సత్వరం పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల డివిజనల్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

బాధితులకు నష్టపరిహారం అందజేస్తాం


సాగిపాలెం వద్ద ఎన్‌హెచ్ 365 బీబీ రోడ్డుకు కొలతలు వేస్తున్న అధికారులు


గోపాలపురం, జూలై 28 (ఆంధ్రజ్యోతి): జీలుగుమిల్లి నుంచి కొవ్వూరు వరకు నిర్మించనున్న జాతీయ రహదారి 365 బీబీ రోడ్డు విస్తర్ణలో భాగంగా బాధితులకు నష్టపరిహారం అందజేస్తామని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కాజా తెలిపారు. దొండపూడి పంచాయతీ పరిధిలోని సాగిపాడు వద్ద జాతీయ రహదారి విస్తర్ణకు అవసరమైన భూమిని సోమవారం గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ క్రమంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇళ్లు, షెడ్లు, షాపులు, మొదలగు వాటికి ప్రభుత్వం నష్టపరిహారం అందజేస్తోందన్నారు.

ధారవరం రైల్వేగేటు మూసివేత


రైల్వే గేటు మూసివేసి ఉన్న దృశ్యం

చాగల్లు, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ధారవరం రైల్వేగేటును సోమవారం నుంచి ఆగస్టు రెండో తేదీ వరకు మూసివేస్తున్నట్టు రైల్వే అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైల్వే ట్రాక్, గేటు మరమ్మతుల కారణంగా మూసివేస్తున్నట్టు చెప్పారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాల గుండా రాకపోకలు సాగించాలని రైల్వే అధికారులు కోరారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ


శ్రీనివాస్‌ను ఆసుపత్రికి తరలిస్తున్న స్థానికులు

నల్లజర్ల, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా వస్తున్న లారీ ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన నల్లజర్ల శివారు ఏకేఆర్‌జీ కళాశాల సమీపంలో సోమవారం మధ్యాహ్నం జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడుకు చెందిన సింగలూరి శ్రీనివాస్ తన ద్విచక్ర వాహనంపై నల్లజర్ల వస్తుండగా ఏకేఆర్‌జీ సమీపంలో ఉన్న మలుపు వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టింది. దీంతో ఆయన కాలు విరిగి అపస్మారకస్థితిలో ఉండడంతో దీన్ని గమనించిన స్థానికులు సమీపంలోని విమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. తర్వాత మెరుగైన వైద్యం నిమిత్తం తాడేపల్లిగూడెంకు తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేస్తామని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

తాళ్లపూడి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): అన్నదేవరపేటకు చెందిన కొయ్యా ముత్యాలు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. దీంతో ఆయన కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు మానవత సేవా సంస్థ రూ. ఏడు వేల ఆర్థిక సాయం అందించినట్టు ఆ సంస్థ అధ్యక్షుడు వెలుగు బంటి శ్రీనివాస్ తెలిపారు. సనపల రాజశేఖర్, అప్పన హనుమంతరావు, అంకెం సురేష్, గెడ్డం సాయిబాబా, ఇంజరపు వెంకటకృష్ణ (అబ్బు), కవల రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రం విద్యార్థులకు క్రీడాపరికరాల పంపిణీ


సమిశ్రగూడెంలో విద్యార్థులకు పౌష్టికాహారం, క్రీడా పరికరాలు పంపిణీ చేస్తున్న మనోజ్ఞ ట్రస్ట్ నిర్వాహకులు

నిడదవోలు, జూలై 28 (ఆంధ్రజ్యోతి): భవిత కేంద్రంలోని విద్యార్థులు సైతం సాధారణ విద్యార్థుల మాదిరిగానే అన్ని రంగాల్లోనూ రాణించ గలుగుతారని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల హెచ్ఎం కే.జిలానీ అన్నారు. సోమవారం సమిశ్రగూడెంలోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు నిలయమైన భవిత కేంద్రంలో విద్యార్థులకు మనోజ్ఞ ట్రస్ట్ ఆట వస్తువులను అందజేసింది. అలాగే కంటిపూడి నాగేంద్ర, సుకన్య దంపతుల సహకారంతో పౌష్టికాహారం, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనోజ్ఞ ట్రస్ట్ అందించిన క్యారమ్ బోర్డ్, షటిల్ బ్యాట్స్, కలర్ కిట్స్ వంటి ఆట వస్తువులు ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయుక్తమన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకుడు కుంచాల విజయ శ్రీనివాస రెడ్డి, గారపాటి విజయదుర్గ, ఉపాధ్యాయులు డీ. రవికుమార్, బీ.లక్ష్మణరావు, గౌరీదేవి, ఫిజియో థెరపిస్ట్ పీ.ఉమాగాయత్రి పాల్గొన్నారు.

అభివృద్ధికి నిర్వచనం.. కూటమి ప్రభుత్వం

● ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు


కరిచర్లగూడెంలో ఆర్అండ్‌బీ రహదారి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి

గోపాలపురం, జూలై 28 (ఆంధ్ర జ్యోతి): రాష్ట్రంలో సుస్థిరాభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిర్వచనమని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. కరిచర్లగూడెంలో నాబార్డు నిధులు రూ. కోటి 50 లక్షలతో నిర్మించతలపెట్టిన ఆర్ అండ్‌బీ రహదారికి సోమవారం ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు 2.9 కిలోమీటర్లు నిర్మించే ఈ రహదారిలో 400 మీటర్ల సిమెంట్ రోడ్డు నిర్మించటం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే సంజీవపురం, నందిగూడెం, రేగులకుంట, గుడ్డిగూడెంలోనూ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రొంగల సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, కరిచర్లగూడెం, సంజీవపురం, గుడ్డిగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు పఠాన్ ముగ్బుల్ బాషా, కనకయ్య దొర, సత్యనారాయణ, సమన్వయ కమిటీ సభ్యుడు నాగరాజు, కొర్లపాటి రాము, గద్దే హరిబాబు, పంచాయతీ రాజ్ డీఈ శ్రీనివాస్, టీడీపీ నేతలు వడ్లమూడి రమేశ్, నూతంగి దొరబాబు, సీనియర్ నేత విష్ణురాజు, తదితరులు పాల్గొన్నారు.

ముళ్లపూడికి ఘన నివాళి


తాడిపర్రులో ముళ్లపూడి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న రైతులు, కార్మికులు

ఉండ్రాజవరం, జూలై 28 (ఆంధ్రజ్యోతి): తాడిపర్రులో ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్ జయంతిని ఆ గ్రామ రైతులు, కార్మికుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముళ్లపూడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు

దివాన్‌చెరువు, జూలై 28 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రజలకు తమ బ్యాంకు ద్వారా మెరుగైన సేవలు అందించడమే ప్రధాన ఉద్దేశమని దివాన్‌చెరువు సీఎస్‌బీ బ్యాంకు మేనేజర్ కే.అరుణ్‌కుమార్ అన్నారు. దివాన్‌చెరువులో సోమవారం బ్రాంచిని ప్రారంభించారు.

పెరుగుతూ.. తగ్గుతూ

» గోదావరి వరద ప్రవాహం
» 5,85,246 క్యూసెక్కులు సముద్రంలోకి విడుదల
» ప్రస్తుత ధవళేశ్వరం వద్ద నీటి మట్టం 10.90 అడుగులు


ధవళేశ్వరం వద్ద గోదావరి వరద ఉధృతి

ధవళేశ్వరం, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ఎగువ పరివాహకంలో కురిసిన వర్షాలు వల్ల వస్తున్న వరదనీటితో భద్రాచలం వద్ద తగ్గుతున్న గోదావరి మరలా పెరిగి ప్రవహిస్తుండగా ధవళేశ్వరం వద్ద వరద ఉధృతి స్వల్పంగా తగ్గుముఖం పడుతోంది. సోమవారం ఉదయం 6లక్షల క్యూసెక్కులను కాటన్ బ్యారేజ్ నుంచి సముద్రంలోకి విడుదల చేయగా, సాయంత్రానికి 5,85,246 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో ధవళేశ్వరం వద్ద గోదావరి నీటి మట్టం 10.90 అడుగులుగా నమోదయింది. ఎగువన భద్రాచలం వద్ద ఆదివారం సాయంత్రానికి తగ్గుముఖం పట్టిన నీటి మట్టం 34.50 అడుగులకు చేరుకోగా లక్ష్మీ బ్యారేజ్ నుంచి విడుదల చేసిన వరద నీటితో రాత్రి నుంచి పెరుగుతూ సోమవారం సాయంత్రానికి 36.10 అడుగులుగా నమోదయింది. ఇది మరో నాలుగు, లేదా ఐదు పాయింట్ల మేర పెరిగి ఆపై తగ్గుముఖం పట్టవచ్చని అధికారులు అంచన. వర్షాలు తగ్గుముఖం పట్టి ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో కాటన్ బ్యారేజ్ నుంచి డెల్టా కాలువలకు నీటి విడుదలను పెంచారు. తూర్పు డెల్టాకు 3700క్యూసెక్కులు, మధ్యడెల్టాకు 2400 క్యూసెక్కులు, పశ్చిమడెల్టాకు 6000క్యూసెక్కులు చొప్పున విడుదల చేస్తున్నారు.

వేటకు వెళ్లి మత్స్యకారుడి మృతి



సత్యారావు మృతదేహం

ధవళేశ్వరం, జూలై 28(ఆంధ్రజ్యోతి): గోదావరిలో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడు ప్రమాదవశాత్తూ మృతి చెందాడు. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. స్థానిక జాలరిపేటకు చెందిన సవదాల సత్యారావు (45)కు భార్య, ఇద్దరు పిల్లలు. కుటుంబ పోషణకు ఎప్పటిలాగే తోటి మత్స్యకారులతో కలిసి సోమవారం తెల్లవారుజామున కాటన్ బ్యారేజ్ వద్ద వేటకు వెళ్లాడు. సత్యారావు బ్యారేజ్ దిగువున ఉన్న పాత ఆనకట్ట స్కవర్ స్లూయిజ్ మీదుగా నడిచి వెళుతూ ప్రమాదవశాత్తూ స్కవర్ స్లూయిజ్ గేట్లు ఉండే రాతి కట్టడంలోకి పడిపోయాడు. ఆ ప్రాంతం ఇరుకుగా ఉండి వరద నీటితో నిండి ఉండడంతో పైకి రాలేక ప్రాణాలు కోల్పోయాడు. అక్కడే ఉన్న మత్స్యకారులు గమనించి రక్షించే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. మత్స్యకారుల సమాచారంతో పోలీసులు, బంధువులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ మేరకు మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ధవళేశ్వరం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గోదావరిలో చేపల వేటతో జీవనం సాగించే సత్యారావు అదే గోదావరికి బలైపోయాడని తమ కుటుంబానికి దిక్కెవరంటూ భార్య దుర్గ కన్నీరుమున్నీరయ్యింది. ఈ ఘటనతో జాలరిపేట విషాదంలో మునిగిపోయింది.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఘనంగా నిర్వహించాలి

● జిల్లా అధికారుల సమావేశంలో జాయింట్ కలెక్టర్ చిన్నరాముడు


ఏర్పాట్లపై మాట్లాడుతున్న జేసీ చిన్నరాముడు

రాజమహేంద్రవరం అర్బన్, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో జేసీ మాట్లాడారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని, మొత్తం 15 శకటాలను ఏర్పాటు చేయాలని వీటిలో పీ-4, రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ శకటాలు ప్రత్యేకంగా ఉండాలని పేర్కొన్నారు. స్వాతంత్ర్య వేడుకలు ఎప్పటిలానే రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రధాన వేదిక, సీటింగ్, అతిథులకు ఆహ్వానం, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులకు ఆహ్వానం వంటి అంశాలను ఆర్డీఓ బాధ్యత వహించాలని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తాత్కాలిక టాయిలెట్లు, పారిశుధ్య ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించాలన్నారు. జాతీయ పతాకావిష్కరణ, గౌరవ వందనం, బందోబస్తు ఏర్పాట్లను జిల్లా పోలీసు యంత్రాంగం చూసుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య వేడుకలు జరిగే ప్రాంగణంలో ఇంటర్నెట్ ఏర్పాట్లు చేయాలని, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు అవార్డుల కోసం శాఖల అధిపతులు ఈనెల 31వ తేదీలోపు పేర్లను ప్రతిపాదించాలని తెలిపారు. సమావేశంలో డీఆర్‌ఓ టి.సీతారామమూర్తి, ఆర్డీఓ కృష్ణ నాయక్, డీఆర్‌డీఏ పీడీ ఎన్‌వీవీఎస్ మూర్తి, డ్వామా పీడీ నాగమల్లేశ్వరరావు, ట్రాన్స్‌కో ఎస్ఈ తిలక్‌కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి మార్టిన్ లూథర్ కింగ్, డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డీపీఆర్‌ఓ లక్ష్మీనారాయణ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి శశాంక, ఐసీడీఎస్ పీడీ శ్రీలక్ష్మి, ఆర్అండ్‌బీ ఈఈ ఎస్‌పీవీ రెడ్డి, మత్స్యశాఖ అధికారి నిర్మలకుమారి, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులను నిర్లక్ష్యం చేస్తే.. మూడు నెలలు జైలు

రాజమహేంద్రవరం సిటీ, జూలై 28(ఆంధ్రజ్యోతి): వృద్ధులను నిర్లక్ష్యం చేస్తే మూడు నెలలు జైలు శిక్ష, రూ. 5000 జరిమానా విధిస్తారని జిల్లా రెవెన్యూ అధికారి టీ. సీతారామమూర్తి తెలిపారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రుల సంరక్షణ విషయమై ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుపై పిల్లలు అప్పీలు చేయలేరని స్పష్టం చేశారు. వృద్ధుల పోషణ అండ్ సంక్షేమ చట్టం -2007 పై జిల్లా అధికారులకు అవగాహన కల్పించారు. వృద్ధులను నిర్లక్ష్యం చేయడం అనేది దురదృష్టకరమైన పరిణామమని, ఇటువంటి చర్యలు మానవీయ విలువలకు వ్యతిరేకమన్నారు.